

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 117 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 25, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







## మంత్రి వర్గమార్పులో.. మేలు జరిగేదెవరికి?



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

గత ప్రభుత్వంలో కుటుంబ పాలన

నేటి ప్రభుత్వంలో స్పష్టంగా లోపిస్తున్న సామాజిక న్యాయం

సంపన్న జాతులకే పెద్దపీట వేయడం సామాజిక న్యాయమా!?

నిమ్న జాతీయుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయొద్దు

ఢిల్లీ పలుకుబడి చక్రం తిప్పనుందా

ప్రజా పాలనలో ప్రగతి భవన్ పరిపాలన సాగుతుందా!

ప్రజాసేవకు పనికిరానోళ్లనును మంత్రులుగా నింపకండి

మంత్రివర్గంలో ఎస్సీ మాదిగకు చోటేక్కడ

ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ రాజకీయ మంత్రి పదవికి పనికిరాదా.!

సిఎం సార్ సామాజిక న్యాయం మర్చిపోవద్దు

మంత్రి పదవిలో మాదిగలకు మళ్లీ మొండిచెయ్యేనా !

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

తెలంగాణ మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ ప్రభుత్వం నియమించబోయే కొత్త మంత్రుల జాబితాలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేయాలని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. తెలంగాణలో మూడవ దఫా జరిగిన ఎన్నికలలో అత్యంత శక్తి కలిగిన బిఆర్ఎస్ పార్టీని ఓడించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రగతి భవన్ భవనాన్ని ప్రజాపాలన భవనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామకరణాన్ని చేసుకుని సామాజిక పద్ధతిలో పరిపాలన కొనసాగిస్తుందన్నారు. అన్నీ తానై ప్రజా పాలన భారాన్ని భరిస్తూ పరిపాలనను కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి శక్తి సామర్థ్యాన్ని

- మిగతా 2లో..



## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికకు షెడ్యూల్ విడుదల

### ఏప్రిల్ 23న పోలింగ్.. 25న ఫలితాలు

**హైదరాబాద్,మార్చి24(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామి నేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

## విరిగిపడ్డ స్టీరింగ్ రాడ్

### పొలాల్లోకి దూసుకెళ్లిన బస్సు

**సిద్ధిపేట,మార్చి24(జై భీమ్ న్యూస్):**

జిల్లాలో పెద్ద ప్రమాదం తప్పింది. బస్సు స్టీరింగ్ రాడ్డు విరగడంతో పంటపొలాల్లోకి దూసుకెళ్లింది ఆర్టీసీ బస్సు. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని ముత్తన్నపేట స్టేజి సమీపంలో బస్సు స్టీరింగి విరిగింది. సరిగ్గా కల్వర్టు వద్దకు వచ్చే సరికి స్టీరింగ్ రాడ్డు విరిగి పల్లెవెలుగు బస్ పంట పొలంలోకి దూసుకెళ్లింది. దీంతో ప్రయాణికులు భయాందోళనతో కేకలు వేశారు. ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నారు. స్టీరింగ్ రాడ్డు విరగడంతో వెంటనే రోడ్డు దింపడం జరిగిందని డ్రైవర్ తెలిపాడు. ప్రమాదాన్ని ఊహించి రోడ్డు దింపడంతో బస్సు పొలాల్లోకి దూసుకువెళ్లిందని, ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పడు. ఏ ప్రమాదం జరగక పోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

### ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు



**హైదరాబాద్,మార్చి24(జై భీమ్ న్యూస్):**

మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.

## సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు



వివరాలు 5లో

## పల్లెల్లో పడకేసిన పాలన

5

### సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు

### పల్లెల దుస్థితిపై కేసీఆర్ మండిపాటు



## సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత వేగవంతం చేయాలి

మాదిగలకు మంత్రి పదవిని కేటాయించాలి

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

మాదిగలను మోసగించొద్దు

ప్రభుత్వం కరుణిస్తే మాదిగలకు మంత్రి పదవి ఒక లెక్కకాదు


డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-**

అసెంబ్లీ సమావేశం అనంతరం సీఎం రేవంత్ రెడ్డిని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ కాంగ్రెస్ శాసనసభ్యులు వేముల వీరేశం, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సి రిజర్వేషన్ చట్టబద్ధతను వేగవంతం చేయాలని కోరినట్లు తెలిపారు. సీఎంను కలిసిన తదనంతరం జై భీమ్ చైర్మన్ మాట్లాడుతూ ఏదైతే గతంలో ప్రభుత్వం మాట ఇచ్చిందో దానిని తూచా తప్పకుండా అమలుపరచి నెరవేర్చాలన్నారు. మాదిగలకు మంత్రి పదవిని కేటాయించడంలో ప్రభుత్వం ఆత్మగౌరవం దాగుందన్నారు. రిజర్వేషన్ల హక్కులకు చట్టబద్ధతను తీసుకొచ్చేముందు మంత్రి పదవిలో మాదిగలకు తప్పకుండా చోటివ్వాలన్నారు.



రాజకీయ వ్యక్తులకు రాజకీయ ప్రలోభాలకు ఎట్టి పరిస్థితిలో తలగొద్దని సూచించారు. ఇప్పటికే ఎంతో వెనుకబడిన ఎస్సీ సామాజిక వర్గంలో మాదిగ జాతి పరిస్థితి దయనీయమన్నారు. మంత్రి పదవిని కేటాయిస్తూ తగిన న్యాయం చేయాలని కోరారు. రాజకీయ ఒత్తిళ్లు రాజకీయ ప్రలోభాలు కాంగ్రెస్ పార్టీలో కొత్తిమీ కాదన్నారు. వాటన్నిటిని పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు మంత్రి పదవి ఇచ్చి తీరుతుందని ఆశా భావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు విప్ తో పాటు జై. భీమ్ చైర్మన్, సీనియర్ జర్నలిస్టులో పాల్గొన్నారు.



### పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ శ్యామల

హైదరాబాద్ : బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేసినందుకు పలువురి యూట్యూబర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యాంకర్ శ్యామల న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు శ్యామల. అయితే విచారణకు వచ్చిన యాంకర్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఒక సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణకు రావాల్సిందిగా గతంలో పోలీసులు ఒకసారి నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులకు ఆమె స్పందించలేదు. ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. అలాగే క్వాష్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చారు. శ్యామలను అరెస్టు చేయవద్దని, నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. అలాగే సోమవారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని హైకోర్టు చెప్పిన నేపథ్యంలో ఉదయమే శ్యామల విచారణకు వచ్చారు.

జై భీమ్ POWER OF PEOPLE

# సంపాదకీయం

## న్యాయబద్ధంగా పునర్విభజన ప్రక్రియ

2026వ సంవత్సరం సమీపిస్తున్న కొద్దీ పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన సమస్య ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ వివాదాస్పదంగా మారుతున్నది. నియోజక వర్గాలను స్తంభింపచేసిన గడువు ముగిసే సంవత్సరం ఇదే. 2026 తర్వాత నిర్వహించే తొలి జనాభా లెక్కలతో తదుపరి దఫా పునర్విభజన తప్పక చేపట్టవలసి వుంటుంది. 1976 ఎమర్జెన్సీలో ఆమోదించిన 42వ రాజ్యాంగ సవరణ ఈ విధంగా స్తంభింప చేయాలని తొలుత నిర్ణయించింది. తరువాత వాజ్‌పేయి హయాంలో ఈ స్తంభనను 2026 వరకూ పొడిగించారు. నియోజకవర్గాల పునర్విభజనలో రెండు అంశాలున్నాయి. 1. ప్రతి పదేళ్లకోసారి జరిగే జనాభా లెక్కల తర్వాత అక్కడ నమోదైన జనాభాను జాతీయ జనాభాతో పోల్చి ఆ నిష్పత్తి ఆధారంగా ప్రతి రాష్ట్రానికి వచ్చే పార్లమెంటరీ సీట్ల సంఖ్య, అలాగే అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యను పున:పరిశీలన చేయడం. 2. జనాభా రీత్యా సాపేక్షంగా సమాన స్థాయిలో వుండేలా పార్లమెంటరీ అసెంబ్లీ నియోజకవర్గాల ప్రాదేశిక సరిహద్దులను పున:నిర్ణయించడం. 1976 రాజ్యాంగ సవరణ, తత్పర్యవ సానంగా వాజ్‌పేయి ప్రభుత్వం 2001లో చేసిన సవరణ కారణంగా 1981, 1991, 2001 దశాబ్దాల జనాభా లెక్కల తర్వాత పునర్విభజన కమిషన్లేవీ ఏర్పాటు కాలేదు. ఈ స్తంభన 2026తో ముగుస్తుంది గనక రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఈ సమస్య ముందుకొచ్చింది. తాజా జనాభా ఆధారంగా పునర్విభజన జరిపితే దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంటులో రాజకీయ ప్రాతినిధ్యం తగ్గి పోతుందనేది ఇక్కడ ప్రాథమికంగా వస్తున్న అభ్యంతరం. రాష్ట్రాల జనాభా పెరుగుదల రేట్లలో హెచ్చు తగ్గులే ఈ వ్యత్యాసానికి కారణం అవుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు సమర్థవంతమైన జనాభా నియంత్రణ చర్యలతో పెరుగుదల రేట్లు బాగా తగ్గించగలిగాయి. అదే సమయంలో కొన్ని రాష్ట్రాలలో ఇది చెప్పుకోదగినంతగా పెరిగింది. దీని ఫలితమేమంటే జనాభాను అదుపు చేయడంలో జయప్రదమైన రాష్ట్రాలకు శిక్ష విధించబడుతుంది. మరో వంక ఆ పని చేయని వాటికి ఎక్కువ సీట్లను బహూకరించి నట్లవుతుంది. పంజాబ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు కూడా కొన్ని సీట్లు కోల్పోతాయని అంచనా వేస్తున్నారు. జనాభా నియంత్రణకు నాయకత్వం వహించిన దక్షిణాది రాష్ట్రాలు పునర్విభజనకు జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవడాన్ని అందుకే వ్యతిరేకిస్తున్నాయి. మీడియాలో కథనాలు వస్తున్నట్టుగా మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్యను ఇప్పుడున్న 543 నుంచి 848కి పెంచినా జనాభా ప్రాతిపదికన అయితే అయిదు దక్షిణాది రాష్ట్రాలకు 40 సీట్లు మాత్రమే పెరుగుతాయి. అదే మరోవైపున ఉత్తరప్రదేశ్ ఒక్కదానికే 63 సీట్లు, బీహార్‌కు 39 సీట్లు పెరుగుతాయి. ఈ విధంగా సీట్ల పంపిణీలో ఈ అసమానతలనే దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. తాజా జనాభా లెక్కల ప్రాతిపదికన పునర్విభజన ప్రక్రియ చేపట్టడం పట్ల వ్యక్తమవుతున్న ఈ వ్యతిరేకతకు సమాధానం గానే కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ ఏ దక్షిణాది రాష్ట్రానికీ సీట్లు తగ్గబోవనీ పైగా నిష్పత్తి సూత్రంతో పెరుగు తాయనీ పేర్కొన్నారు. అయితే ఈ ప్రకటన కూడా అస్పష్టమైందిగానే వుంది. ఎందుకంటే నిష్పత్తి సూత్రం ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం తీసుకుంటారా లేక ప్రస్తుత సీట్ల నిష్పత్తి ప్రకారమా అనే స్పష్టత లేదు. జనాభా ప్రకారమే అయ్యేట్టయితే అప్పుడు ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లలో నిష్పత్తికి మించి వాటా వస్తుంది. ప్రస్తుత పరిస్థితిలో అనుసరించదగిన అత్యుత్తమ పద్ధతి ఏమంటే ప్రస్తుతం ఒక్కో రాష్ట్రానికి వున్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా పెంపుదల చేయడం. దీనివల్ల ప్రజలకు ప్రాతినిధ్యం వహించేందుకు మొత్తం సీట్ల సంఖ్య పెంచడంతో పాటు రాష్ట్రాల మధ్యలో ప్రస్తుతం వున్న సీట్ల నిష్పత్తిని కాపాడినట్లవుతుంది. జనాభా పెరుగుదల ప్రకారంగాక ఇప్పుడున్న సీట్ల కేటాయింపు మేరకే ప్రతి రాష్ట్రం అదనంగా సీట్లు పొందుతుంది. ఉదాహరణకు మొత్తం సీట్లు 800కు పెంచితే అప్పుడు తమిళనాడుకు వున్న 39 స్థానాలకు మరో 18 తోడై 57కు చేరుతుంది. ఆ విధంగా మొత్తం సీట్ల సంఖ్యలో ఇప్పుడున్న నిష్పత్తి అలాగే వుంటుంది. ఇదే ఫార్ములా ప్రకారం చేస్తే కేరళకు తొమ్మిది సీట్లు ఎక్కువగా పెరిగి 29కి చేరతాయి. ఇప్పుడు 80 స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌కు 38 పెరిగి 118 అయితే...25 సీట్ల పెంపుతో బీహార్‌కు 79 అవుతాయి. ఇవి ఇప్పుడు వాటికి వున్న దామాషా కొనసాగింపే అవుతాయి. కనుక మరింత మెరుగైన ప్రాతినిధ్యం కోసం మొత్తం సీట్ల సంఖ్యను పెంచే సందర్భంలో ఏ రాష్ట్రం కూడా వున్న సీట్లను కోల్పోకుండా చూసినట్లు అవుతుంది. ఏమైనా ఈ పద్ధతిపై ఏకాభిప్రాయం కుదరని పక్షంలో వుండే ఒకే ఒక ప్రత్యామ్నాయం పునర్విభజన ప్రక్రియను మరో పాతికేళ్లు వాయిదా వేయడమే. ఈ సమస్య చర్చించేందుకూ ఒక ఉమ్మడి వైఖరికి వచ్చేందుకుగాను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మార్చి 22న దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులూ పంజాబ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ నుంచి ప్రధాన పార్టీలనూ ఆహ్వానించారు. ఈ సంయుక్త సమావేశంలో తీసుకునే వైఖరితో పునర్విభజన సమస్యకు పరిష్కారం వేగం పుంజుకోవాలి.

## మత ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగం ఉల్లంఘనే

బెంగళూరు: ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలన్న కర్నాటక ప్రభుత్వం నిర్ణయంపై చర్చ సాగుతున్న నేపథ్యంలో మతం ఆధారిత కోటాను రాజ్యాంగం అనుమతించదని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలె ఆదివారం స్పష్టం చేశారు. అటువంటి రిజర్వేషన్లు మన రాజ్యాంగం రూపశిల్పి బిఆర్ అంబేద్కర్‌కు వ్యతిరేకమైనవేనని కూడా ఆయన అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ అత్యున్నత విధాన నిర్ణాయక విభాగం అఖిల భారతీయ ప్రతినిధి సభ (ఎబిపిఎస్) సదస్సు ముగింపు రోజు విలేకరులతో హొసబలె మాట్లాడుతూ, 'మతం ఆధారిత రిజర్వేషన్‌ను బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఆమోదించడం లేదు. ఆ పని చేస్తున్నవారు ఎవరైనా మన రాజ్యాంగం రూపశిల్పికి వ్యతిరేకంగా వెళుతున్నట్లే' అని వ్యాఖ్యానించారు. ముస్లింల కోసం మతం ఆధారిత రిజర్వేషన్లను ప్రవేశపెట్టేందుకు గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర చేసిన యత్నాలను హైకోర్టులు, సుప్రీం కోర్టు తోసిపుచ్చాయని కూడా ఆయన వెల్లడించారు. అటువంటి కోటా కోసం నిబంధనలను కోర్టులు తిరస్కరించాయని హొసబలె స్పష్టం చేశారు. మహారాష్ట్రలో 17వ శతాబ్దపు మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిపై వివాదం గురించిన ప్రశ్నకు హొసబలె సమాధానం ఇస్తూ, ఔరంగజేబును ఒక ఐకన్‌ను చేశారని, సామాజిక సామరస్యంలో విశ్వాసం ఉన్న అతని సోదరుడు దాడా షికోహ్‌ను అలా చేయలేదని చెప్పారు. భారత విలువలకు వ్యతిరేకంగా సాగిన వారిని ఐకన్‌లను చేశారని ఆయన ఆరోపించారు. బ్రిటిష్‌వారిని ప్రతిఘటించినవారిని కాకుండా వారిపై పోరాడినవారిని స్వాతంత్ర్య యోధులుగా పేర్కొన్నారని కూడా ఆయన అన్నారు. మొగల్ చక్రవర్తి అక్బర్‌పై పోరాడినందుకు రాజపుత్రుల రాజు మహారాణా ప్రతాప్ వంటి ప్రముఖులను హొసబలె కొనియాడారు. 'ఆక్రమణ మనస్తత్వం'తో ఉన్నవారు భారత్‌కు ముప్పు కలిగిస్తున్నారని ఆర్‌ఎస్‌ఎస్ నేత అన్నారు. 'భారతీయ విలువలను మన్నించేవారికి మనం దన్నుగా ఉండాలి' అని హొసబలె సూచించారు.

# మంత్రివర్గ మార్పులో మేలు జరిగేదెవరికి ?

మొదటి పేజీ తరువాయి

ఏ కోశానా తక్కువవంచన వేయడానికి వీలు లేదన్నారు. అన్ని సామాజిక వర్గాల నాయకులకు మంత్రి పదవులు కేటాయించడంలో సీఎం పకడ్బందీ వ్యూహరచనలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు, తెలంగాణ నాయకుల మంత్రి పదవుల పట్ల సిఫారసులు చేస్తున్నారని తెలంగాణ సమాజం ఘాటుగా చర్చించుకుంటున్నన్నారు. దానికి తోడుగా సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు సూచించిన పేర్లకే మంత్రి పదవులు కేటాయించే ఆస్కారం ఉందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా జనాభా ప్రాతిపదికన మంత్రి పదవులను కేటాయించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో భీఆర్ఎస్ పార్టీ అవలంబించిన విధి విధానాలనే నేడు కొనసాగిస్తున్నట్లుగా తెలంగాణ సమాజం భావిస్తుందన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి పెద్దపీట వేయడమే కాకుండా నేడు జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు చోటు తగ్గకుండా అన్ని వర్గాలు కుట్రలు పండడాన్ని ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటూ ఢిల్లీ పెద్దలు ఏకీభవిస్తున్నట్లు రాష్ట్ర పరిపాలన పరిస్థితులు.వెల్లడిస్తున్నాయన్నారుఢిల్లీ పెద్దలను మచ్చిక చేసుకునే తాకతు కాంగ్రెస్ ఎమ్మెల్యేలైన మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులకు లేనందున మంత్రి పదవి రేసులో దూరంగా ఉంటున్నట్లు అర్థమవుతుందన్నారు. 33 లక్షల జనాభా గలిగిన మాదిగలను ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమల్లో కండ్లకు అద్దినట్టు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ తొమ్మిది(9) శాతం రిజర్వేషన్లు కేటాయించి రావలసిన రెండు శాతం వాటాను ఏ రీతిగానయితే నిలుపుదల చేశారు మంత్రివర్గ విస్తరణలో ప్రత్యర్థులు ఇతర సాధన సభ్యులు మంత్రి పదవిలో రేసులో ఢిల్లీ స్థాయి రాజకీయాలను ప్రభావితం చేస్తున్నందున మంత్రిగా మాదిగలను నియమించే ఆస్కారం ఎక్కడ కనిపిస్త లేదన్నారు. రాజకీయ పలుకుబడి స్థిరాస్తుల పలుకుబడి లాబీయింగల పలుకుబడి ఎస్సీ మాదిగ శాసనసభ్యులు చేయలేకపోతున్నందునే మంత్రి పదవిలో అవకాశం దక్కించుకోలేకపోతున్నారన్నారు. 9శాతం జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గ ఆత్మగౌరవాన్ని అణిచివేయడం సహించలేనిదన్నారు. రిజర్వేషన్ల హక్కులను పక్కాగా అమలుపరుస్తూ చట్టబద్ధత కల్పిస్తామని మోసం చేస్తూ ఇటు గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ ఉద్యోగాల ఫలితాల విడుదల చేయడమే కాకుండా అటు మంత్రి పదవులలో మాదిగ సామాజిక వర్గ రాజకీయ ఎదుగుదలను అడ్డుకట్ట వేస్తూ సామాజిక వర్గాన్ని అభివృద్ధి చెందకుండా అణిచివేయాలనే కుట్రలో భాగంగానే తీవ్రమైన రాజకీయ పరలోభాలు కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ శాఖలలో ఎక్కడో ఒకచోట మాదిగ సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించామని ప్రకటించుకుంటూ మంత్రి పదవికి దూరం చేస్తానంటే ఎట్టి పరిస్థితిలో సహించేది లేదన్నారు. రాజకీయంగా ఇప్పటికే చాలా నష్టం జరిగిపోవడం వల్ల మాదిగ సామాజిక వర్గం పూర్తిగా వెనుకబడి పోయిందన్నారు. కచ్చితంగా మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనంటూ మొండిగా అడిగారు. ప్రజా పాలన పేరును రాజకీయ పాలనకు వాడుకుంటూ మహనీయుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసత్వాన్ని సామాజిక ప్రజాపాలనలో కొనసాగిస్తున్నామని ప్రతి సభలోను సమావేశాల్లోనూ బహిరంగంగా ప్రకటించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు మంత్రి పదవి అని సరికి పూర్తిగా దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. అడ్డంకులు ఏవైనా, వ్యతిరేక ఆలోచనలు ఏమైనా,రాజకీయ ప్రలోభాలు ఏమైనా, ప్రత్యర్థుల పలుకుబడులు ఏమైనా మాదిగలకు మంత్రి పదవిలో చోటు దక్కకుండా చేయడం లక్ష్యంగా పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఢిల్లీ పెద్దలను తప్పుదోవ పట్టించడానికి యావత్ తెలంగాణ సమాజంతో పాటు మాదిగ సామాజిక వర్గం తీవ్రంగా మనస్థాపానికి గురవుతుందన్నారు. ఎన్ని సాధించిన ఒక జాతికి మంత్రి పదవి రావడం అత్యంత గొప్పతనం అన్నారు మిగతా సామాజిక వర్గాలకు కావలసినంత న్యాయం చేస్తున్నప్పుడు మాదిగ జాతిని ఎందుకు అణచివేస్తున్నారన్నారు. ఉద్యమాన్ని అంటిపెట్టుకొని జీవించిన సీఎం రేవంత్ రెడ్డి కూడా మాదిగలను మోసం చేస్తుండడం సహించలేకపోతున్నామన్నారు. ఇప్పటికే పలుమార్లు మాదిగలు ముఖ్యమంత్రితో పాటు ఢిల్లీ పెద్దలను కలిసి మంత్రి పదవి దక్కే విధంగా లిఖితపూర్వకమైన వినతి పత్రాలు సమర్పించి న్యాయం కోసం శాంతియుత మార్గంలో పోరాటం చేస్తున్నారన్నారు. వ్యక్తిగత ఆస్తులను కాపాడుకోవడం కోసం, రాజకీయ పలుకుబడిని పెంపొందించుకోవడం కోసం, ప్రజాస్వామ్యాన్ని సామాజిక న్యాయం పేరు మీద వ్యక్తిగత స్వలోభానికి గురిచేయడాన్నీ నేడు పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీలో సర్వసాధారణమైపోయిందన్నారు. పోరాటాల కాడ మేము ప్రాణత్యాగాల కాడ మేము ఉద్యమాలకాడ మేము ప్రభుత్వాలకు అండగా నిలబడే కాడ మేము జీవితాలు మేము త్యాగం చేసుకోవడమే కాకుండా ప్రాణత్యాగలను లెక్కచేయకుండా అండగా నిలుస్తున్నప్పుడు ఇంత పెద్ద రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక్క మంత్రి పదవిని మాదిగలకు కేటాయించకుండా యావత్ జాతిని మననికంగా అవమానపరచడం దేనికోసమో కాంగ్రెస్ ప్రభుత్వం తెలియజేయాలన్నారు. దేశవ్యాప్తంగా నూతన రాజకీయాన్ని అవలంబిస్తున్న ఏఐసిసి జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రాజకీయ ప్రక్షాళనను ముందస్తుగా పసిగట్టి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా రాజకీయ పలుకువడిని పట్టించుకోకుండా నిజాయితీగా మాదిగలకు మంత్రి పదవిని కేటాయించి ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ గొప్పదనాన్ని చాటిచెప్పుకోవాలన్నారు. మాదిగలకు మంత్రి పదవి కేటాయించకుంటే ఉద్యమాలు ఎగిసిపడే ఆస్కారం ఉందన్నారు. దేన్నైనా సహించవచ్చుగాని ఆత్మగౌరవం మీద దెబ్బ కొట్టడం ప్రాణం ఉన్నంతవరకు సహించలేమన్నారు. ఢిల్లీ పెద్దల జోక్యమా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల పలుకుబడా... కాంగ్రెస్ నాయకుల లాబీయింగో తెలియదు గాని తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను నూతన మంత్రివర్గ విస్తరణ బొక్కబోర్ల పడేసే ఆస్కారం ఉందన్నారు.

## సాటిలేని మేటి సంపాదకులు

మానికొండ చలపతిరావు (1908 -1983) పత్రికా రచయిత, సంపాదకుడు, గ్రంథకర్త, సాహితీవేత్త, మానవతా వాది. నిర్భయమైన, నిష్పాక్షికమైన శక్తివంతమైన, పాఠకులను ఎంతగానో ఆకట్టుకునే రచనలకు చలపతి రావు, భారత దేశంలోనే ఇంగ్లీష్ జర్నలిజంలో గొప్ప సంపాదకులుగా మిగిలి పోయారు. భారతదేశ ప్రభుత్వం ప్రెస్ కమిషన్ ఏర్పాటు చేయడానికి ఆయనే ప్రధాన కారకులు.మానికొండ చలపతి రావు1908 సంవత్సరంలో విశాఖపట్నంలో జన్మించారు. బాల్యం నుండి ఆయన జర్నలిస్టు కావాలని అనుకోలేదు. అయితే వార్తా పత్రికలను మొదటి నుండి చివరి వరకు ఆసాంతం ఇష్టంగా చదివే అలవాటు చేసుకున్నారు. ఎం.ఏ., బి.ఎల్. పట్టాలను పొంది కొంతకాలం న్యాయవాదిగా పని చేశారు. ఆయన విశాఖ పట్నంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన "ఎథేనియం" అనే పేరుతో సాహిత్య సాంస్కృతిక సంస్థను నెలకొల్పి తాను కార్యదర్శిగా పనిచేశారు. తర్వాత "పీపుల్స్ వాయిస్", "వీక్ ఎండ్", "హిందూస్థాన్ టైమ్స్" పత్రికలలో వేర్వేరు కాలాలలో సహాయ సంపాదకులుగా పనిచేశారు. జవహర్‌లాల్ నెహ్రూ 1938లో స్థాపించారు. జవహార్ లాల్ నెహ్రూ 1938 లో లక్నో నుండి ప్రారంభించిన "నేషనల్ హెరాల్డ్" దినపత్రికకు చలపతి రావు ను సహాయ సంపాదకునిగా నియమించారు. అయన చిత్తశుద్ధితో, అంకిత భావంతో, రాజీ లేని, ఒత్తిళ్ళకు లొంగని శక్తివంతమైన సంపాదకీయాలు, వ్యాసాలు రాశారు. దేశంలో కొద్దిమంది జర్నలిస్టులు అటువంటి శక్తితో వ్రాయ గలిగారు, అతి తక్కువ మంది ఆయన అనుసరించిన పదబంధాలను, భాషపై పట్టును కలిగి ఉండేవారు. నేషనల్ హెరాల్డ్ మూసి వేయడం ద్వారా ది హిందూస్తాన్ టైమ్స్‌లో అసిస్టెంట్ ఎడిటర్‌గా పని చేయడానికి ముందు స్వాతంత్ర్య పోరాటంలో ప్రెస్ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.1946 లో అప్పటి ప్రభుత్వం మూసివేసిన తరువాత తిరిగి తెరిచినప్పుడు ఆయన నేషనల్ హెరాల్డ్ ఆఫ్ లక్నోకు సంపాదకులు అయ్యాడు. అదే పత్రికకు సంపాదకులుగా 1946 నుండి 1978 వరకు కొనసాగి నెహ్రూకు సన్నిహిత మిత్రుడై భారత దేశం లోని ప్రముఖ పత్రికా సంపాదకులుగా పేరుపొందారు.శక్తివంతమైన సంపాదకీయాలు మరియు వ్యాసాలు రాశారు. దేశంలో కొద్దిమంది జర్నలిస్టులు మాత్రమే అటువంటి శక్తితో వ్రాయ గలిగారు, తక్కువ మంది ఆ పదబంధాన్ని కలిగి ఉండేవారు. యునెస్కో ప్రెస్ నిపుణుల కమిటీలో సభ్యుడిగా పని చేశారు. ఆయన 1955 లో యుఎస్ ఎస్ఆర్, పోలాండ్ మరియు యుగోస్లేవియాలో పర్యటించిన జవహర్ లాల్ నెహ్రూతో కలిసి వచ్చిన ఇండియన్ ప్రెస్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. 1958 లో, ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించారు. చలపతి రావు ఇంటర్నేషనల్ ప్రెస్ ఇన్స్టిట్యూట్ ఇనిషియేటింగ్ కమిటీ సభ్యులు కూడా. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (×అఎఖుఅ ఖీవఎతీఢ్ఱశీఅ శీట ఔశీతీఎఱఅస్త్ర జీశీబతీఅుశ్రీఱర్ంఅనే సంస్థను వ్యవస్థీకరించి దానికి మొదటి అధ్యక్షులై, ఆ సంస్థను 1950 నుండి 1955 వరకు ట్రేడ్ యూనియన్ పద్ధతిలో నడిపి దేశంలోని పత్రికా రచయితలకు మేలైన స్థితిగతులను కల్పించ డానికి ఎంతగానో పాటు పడ్డారు.1952 లో చైనాకు భారత ప్రభుత్వ గుడ్విల్ మిషన్ సభ్యులు. ఆయన జవహర్ లాల్ నెహ్రూ, గోవింద వల్లభ పంత్ ల జీవిత్ర చరిత్రలను ఆంగ్లంలో రచించారు. ది ప్రెస్ ఇన్ ఇండియా (ఎష్ట్రవ ్రాతీవంం అఅ ×అఎఖు) అనేది ఆయన ప్రసిద్ధిచెందిన గ్రంథం.ఆయన1983 మార్చి 25 తేదీన పరమ పదించారు.


## అమృత్‌సర్‌లో హిమాచల్ బస్సుల ధ్వంసం

అమృత్‌సర్ : హిమాచల్‌ప్రదేశ్ ఆర్‌టిసి (హెచ్‌ఆర్‌టిసి)కి చెందిన నాలుగు బస్సులను ధ్వంసం చేయడంతోపాటు ఖలిస్తానీ అనుకూల నినాదాలను రాసిన ఘటన పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో శనివారం చోటు చేసుకుంది. అమృత్‌సర్ బస్టాండ్‌లోని ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్‌లో బస్సులు నిలిపిఉన్న సమయంలో ఈ ఘటన జరిగింది. హెచ్‌ఆర్‌టిసి డివిజనల్ మేనేజర్ రాజ్‌కుమార్ పాఠక్ మాట్లాడుతూ ధ్వంసమైన బస్సులు బిలాస్‌పూర్, డెహ్రా, ఉనాకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రంలోని మొహాలీ జిల్లా ఖరార్‌లో గుర్తుతెలియని వ్యక్తులు హెచ్‌ఆర్‌టిసి బస్సులను ధ్వంసం చేసిన కొన్ని రోజుల తరువాత అదే తరహా ఘటన జరగడం పట్ల హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది.

## ముంబయిలోని నివాస భవనంలో అగ్నిప్రమాదం

ముంబయి: ముంబయిలోని విద్యావిహార్ ప్రాంతంలోని 13 అంతస్తుల నివాస భవనంలో సోమవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక సెక్యూరిటీ గార్డు మృతి చెందగా, మరొక వ్యక్తి గాయపడ్డాడని ఒక అధికారులు తెలిపారు. విద్యావిహార్ స్టేషన్ ఎదురుగా ఉన్న నాథని రోడ్‌లో ఉన్న తక్షశిల కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో తెల్లవారుజామున 4.35 గంటలకు మంటలు చెలరేగాయని అగ్నిమాపక అధికారి తెలిపారు. భవనంలోని మొదటి, రెండవ అంతస్తులు మంటల్లో చెలరేగాయని ఆయన తెలిపారు. 15 నుండి 20 మందిని సురక్షితంగా రక్షించినట్లు ఆయన వెల్లడించారు. ఇద్దరు సెక్యూరిటీ గార్డులు గాయపడి రాజవాడి ఆసుపత్రికి తరలించగా, వారిలో ఒకరు ఉదయ్ గంగన్ (43) మరణించినట్లు ప్రకటించారు. మృతుడు 100 శాతం కాలిన గాయాలతో మరణించాడని అధికారి తెలిపారు. మాతో వ్యక్తి సభాజిత్ యాదవ్ (52) 25 నుండి 30 శాతం కాలిన గాయాలతో బాధపడుతున్నాడని, ఆయన చికిత్స పొందుతున్నాడని ఆయన చెప్పారు. మంటలు ఉదయం 7.33 గంటలకు అదుపులోకి తీసుకువచ్చామని అధికారి తెలిపారు. అగ్నిప్రమాదానికి కారణం ఇంకా తెలియరాలేదు.

## అమెరికా చట్టాలకు భారతీయ విద్యార్థులు లోబడి ఉండాలి



న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తరువాత సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా వలసదారులపై ఆయన ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నేపథ్యంలో అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు చేసింది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు ఆయా దేశాల విచక్షణాధికారాలకు సంబంధించినవని, వాటిని పాటించవలసిన బాధ్యత విద్యార్థులపై ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. అమెరికా చట్టాలకులోబడి అక్కడ చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు ఉండాలని కేంద్రం సూచించింది. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు సాయం అందిస్తాయని కేంద్రం తెలియజేసింది. విదేశీయులు మన దేశానికి వచ్చినప్పుడు మన చట్టాలు, నిబంధనలకు కట్టుబడి ఉండాలని మనం భావిస్తామని, అదే విధంగా మన పౌరులు విదేశాల్లో ఉన్నప్పుడు ఆయా దేశాల చట్టాలు, నిబంధనలను పాటించాలని విదేశాంగ శాఖ కార్యదర్శి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. చట్టవిరుద్ధ నిరసనలను అనుమతించే కాలేజీలకు, యూనివర్శిటీలకు ఫెడరల్ నిధులను నిలిపివేస్తామని, ఆందోళనలకు పాల్పడేవారిని జైలుకు లేదా వారి స్వదేశానికి పంపించడం జరుగుతుందని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది.

# ఓయూలో వీసీ ఇచ్చిన అప్రజాస్వామిక సర్క్యులర్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని.. బహుజన విద్యార్థి సంఘాలు డి జాక్ ఆధ్వర్యంలో ఓయూలో ప్రెస్ మీట్

**ప్రజా ప్రభుత్వం అన్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కాస్త నియంతృత్వ ప్రభుత్వం గా మారిందని ఆరోపించారు**

**గత బిఆరెస్ ప్రభుత్వం కేసీఆర్ కు పట్టిన గతే కాగ్రెస్ ప్రభుత్వం కు పడుతుందని హెచ్చరిక**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్ :

సోమవారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఓయూ వీసీ ఇచ్చిన అప్రజాస్వామిక సర్క్యులర్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని బహుజన విద్యార్థి సంఘాలు మరియు డి జాక్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రొ. గాలి వినోద్ కుమార్ మరియు బహుజన జేఏసీ చైర్మన్ వేల్పుల సంజయ్ లు మాట్లాడుతూలి ఉస్మానియా విశ్వవిద్యాలయం అంటేనే చదువులు, అనేక సామాజిక మరియు ప్రజాస్వమిక ఉద్యమాలకు నెలవు. రాష్ట్రంలో, దేశంలో ఎక్కడా ఎవ్వరికీ ఎటువంటి అన్యాయం జరిగిన ప్రశ్నింస్తుంది జరిగిన అన్యాయాన్ని నిగ్గదీసి అడుగుతుంది, పాలకుల తప్పిదాలలను కడుగుతుంది. ఇది ఓర్చుకోలేకనే ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఓయూలో వీసీ ఒక అప్రజాస్వమిక సర్క్యులర్ ను తీస్తే దానిని ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇప్పటి వరకు ఖండించలేదు. అంటే ఓయూ లో ఎటువంటి నిరసనలు, ఉద్యమాలు జరగవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం కోరుకుంటుందా... అందుకే వీసీ ప్రొ.కుమార్ తీసిన ఈ సర్క్యులర్ వెనక ముమ్మాటికీ కాగ్రెస్ ప్రభుత్వం హస్తం ఉంది అని చెప్పక తప్పదు. ఇప్పటికైన ప్రభుత్వం ఇటువంటి చర్యలను మానుకోకపోతే గత బిఅరెస్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగలతో పెట్టుకుంటే ఏమైందో కాగ్రెస్ ప్రభుత్వం కు తెలియంది కాదు. మీరు కూడా ఇటువంటి వాటిని సమర్థిస్తూ ప్రోత్సహిస్తే దానికి తగిన మూల్యం చెల్లించుకుంటారు. గత బిఅరెస్ ప్రభుత్వం కు పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరిస్తున్నాం. కాగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజా ప్రభుత్వం అని మీరు అనుకుంటే వెంటనే ప్రస్తుత వీసీ గారితో మాట్లాడి ఈ అప్రజాస్వమిక సర్క్యులర్ ను వెంటనే ఉపసంహరించుకునేలా చేయాలని ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నాము లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.



# ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తికి ఘన సన్మానం



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

గోవాలో జరిగిన 47వ భారత మాస్టర్స్ (వెటరన్) నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తిని సన్మానించిన ప్రెస్ క్లబ్ బాధ్యులు. నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్స్ వెటరన్ విభాగంలో 55 ప్లస్ లో గడ్డం కేశవమూర్తి గుజరాత్, రాజస్థాన్, జట్టు క్రీడాకారులను సునాయాసంగా ఓడించారు. జాతీయస్థాయి మెయిన్ డ్రాలో ప్రవేశించి ఝూర?ండ్ జట్టు క్రీడాకారులపై 21-13, 21-11 స్కోరుతో విజయం సాధించారు. ఆరుపదుల వయసులో మాటల్లోనే కాకుండా క్రీడల్లో కూడా అద్భుత ఫాంతో పథకం సాధించిన గడ్డం కేశవమూర్తిని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్ లు శాలువాకప్పి, జ్ఞాపిక అందించి సత్కరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి సలహాలు, సూచనలు క్లబ్ కు అవసరమని, నిరంతరం జర్నలిస్టుల పక్షాన నిలుస్తూ తన వాధ్దాటితో తప్పొప్పులను నిర్భయంగా వెల్లడించే గొప్పననసున్న నాయకుడు కేశవమూర్తి అని కొనియాడారు. ఎంతో క్రమశిక్షణతో ఉంటే తప్ప 59 ఏళ్ల వయస్సులో షటిల్ ప్లేయర్ గా రాణించడం సాధ్యం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, ఈసీ మెంబర్ దిలీప్, జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు కక్కెర్ల అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్, 24 మార్చి 2025






జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాలులో సోమవారం మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిసిపి సెంట్రల్ జోన్ అంకిత్ కుమార్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాలులో సోమవారం మాదకద్రవ్యాల జిల్లా నిరోధక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలనీ, గంజాయి, డ్రగ్స్ రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, హై వే ల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా గంజాయి, డ్రగ్స్ వినియోగం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ పంపిణీ చేసే పెడ్లర్స్ ను గుర్తించి వారిపై కఠిన కేసులు నమోదు చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం కూడా శిక్షార్హమేనని, గంజాయి, డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన 350 ప్రహరీ క్లబ్ ల ద్వారా విద్యార్థుల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాలపై చైతన్యం కల్పించాలని సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లోని, ప్రముఖ రోడ్ల కూడళ్లు టోల్ ఫ్రీ నంబర్ 1908 ప్రదర్శించాలన్నారు. పోలీస్, విద్య, మెడికల్, అధికారులతో ప్రత్యేక బృందంగా ఏర్పాటుచేసి పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు పై విస్తృత అవగాహనకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డిసిపి ఈస్ట్ జోన్ అంకిత్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు, రవాణాపై పెద్ద ఎత్తున నిఘా పెట్టామన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు జరగకుండా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 23 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఎం అండ్ హెచ్ఓ. సాంబశివ రావు, జిల్లా సంక్షేమ అధికారి రాజామణి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డి ఎస్ పి సైదులు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఏసీపీలు కిరణ్ కుమార్, రవీందర్, రవాణా, పోలీస్, డ్రగ్స్, అటవీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన బూర్గుల కవిత

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్



జువాలజీ విభాగ పరిశోధకురాలు బూర్గుల కవితకు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్తోరాటే ప్రకటించారు. డాక్టర్ బూర్గుల కవిత ఎక్ట్రక్షన్, ఐసోలేషన్ అండ్ క్యారక్టరైజేశన్ ఆఫ్ బయో యాక్టీవ్ ప్రిన్సిపుల్స్ ఫ్రం కేలట్రోపిస్ ప్రోసీరా రూట్ ఎక్ట్రాక్ట్ అండ్ ఎవాల్యూయేషన్ ఆఫ్ ఇట్స్ యాంటి బ్యాక్టీరియల్ పొటేన్షియల్ అగైన్స్ట్ హ్యూమన్ పాతోజినిక్ బ్యాక్టీరియా అనే అంశం పై విభాగ ఆచార్యులు ఆచార్య మామిడాల ఇస్తారి పర్యవేక్షణలో పూర్తి చేసారు, ప్రస్తుతం డాక్టర్ బూర్గుల కవిత ఎస్.ఆర్.అండ్ బీ.జీ.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ బూర్గుల ను అభినందించారు.

# హార్ట్ ఎటాక్ తో రజక కార్మికుడు శంకర్ మృతి

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్



కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన దొడ్డిపాటి శంకర్ శుక్రవారం తెల్లవారుజామున హార్ట్ ఎటాక్ తో మృతి చెందారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం శంకర్ ఉదయం గుండెనొప్పి వస్తుందని తెలుపగా హాస్పిటల్ తీసుకెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయాడని తెలిపారు. కాగా శంకర్ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలోని నాయకులు, కూలసంఘాలు, బంధువులతో అక్కడికి చేరుకొని సంతాపం ప్రకటించారు. కాగా శంకర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా వుండాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఈ నెల 25 నుండి 27 వరకు కొనసాగనున్న మేళ**



వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు. సోమవారం సాయంత్రం ఈ నెల 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు జి.ఎం. కన్వెన్షన్ హాల్, నక్కలపల్లి రోడ్, రంగసాయిపేట, వరంగల్ యందు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి పటిష్టంగా చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్టియం, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ నిర్వహించడం జరుగుతుందని మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన 40 రైతు ఉత్పత్తిదారు సంఘాల యొక్క ఉత్పత్తులకు సంబంధించిన ప్రదర్శన స్టాల్స్, అమ్మకం వంటి కార్యక్రమాలు ఉంటాయని రైతు ఉత్పత్తిదారు సంఘాల ఉద్దేశం, లక్ష్యాలు, విజయాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి పొందేటటువంటి వివిధ బ్యాంకు లింకేజీ పథకాలు నిష్ణాతులైన శాస్త్రవేత్తల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం అందరూ రైతులకు అందించబడుతుందని ఇట్టి సదవకాశాన్నివినియోగించుకొవడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం.చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్య రాణి జిల్లా వ్యవసాయ అధికారి కే.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్‌నగర్‌లో భారీపేలుడు

**క్రిసెంట్‌కేఫ్ అండ్ బేకర్స్‌లో పేలిన సిలిండర్**

**ఐదుగురికి గాయాలు**

హైదరాబాద్,మార్చి24(జై భీమ్ న్యూస్):

ఎస్ఆర్‌నగర్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి చుట్టూపక్కల ఉన్న వారు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. సోమవారం ఉదయం క్రిసెంట్ కేఫ్ అండ్ బేకర్స్‌లో సిలిండర్ భారీ శబ్ధంతో పేలింది. పేలుడు ధాటికి షాప్‌లోని సామాగ్రి పూర్తిగా ఛిద్రమవ్వగా, ఐదుగురికి గాయాలయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ప్రమాద సమయంలో కేఫ్‌లో కస్టమర్లు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో 120 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యలను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీఓలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులతో పాటు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సీపీని మర్యాదపూర్వకంగా కలసిన ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్



వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా భాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ ను పబ్లిక్ ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ సంతోషినితో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ నేరానికి పాల్పడిన నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసి బాధితులకు న్యాయం అందించాలని తెలిపారు.సిపిని కలసిన వారిలో అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురలీధర్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రవి కిరణ్, బృంద, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పావని,దుర్గ బాయి వున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# టీబి రహిత సమాజంగా తీర్చిదిద్దుదాం

**ఐదు గ్రామాలను టీవీ రహిత గ్రామాలుగా ప్రకటన**
**జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




క్షయ వ్యాధి నిర్మూలనకు సకాలంలో క్రమం తప్పకుండా వైద్యచికిత్స పొందడం, మందులు వాడడం ద్వారా వ్యాధిని నివారించవచ్చునని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. మార్చి,24 ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంను పురస్కరించుకొని కాకతీయ మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు గ్రామాలను క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు, క్షయ వ్యాధి నిర్మూలనకు గాను డాక్టర్లు సిఫారసు చేసిన ప్రకారం క్రమం తప్పకుండా మందులు నియోగించడంతో పాటు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని ఈ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధికాదని కలెక్టర్ తెలిపారు. (అవును మనం టీబిని అంతం చేయగలం) భాగస్వాములు అందరూ సంకల్పంతో కృషి చేయడం, లోపాలను గుర్తించి సరిదిద్దడం, మెరుగైన సేవలు అందించడం ద్వారా 2025 నాటికి టీబి రహిత తెలంగాణ, భారతదేశం కోసం కృషి చేయడం జరుగుతున్నది. హనుమకొండ జిల్లాలోని 26 ప్రభుత్వాసుపత్రులను కలుపుకొని సేవలు అందించేందుకు గాను మూడు ట్రీట్మెంట్ యూనిట్స్ గా హనుమకొండ ,ముల్కనూరు, పరకాల లో పనిచేస్తున్నాయి వ్యాధి నిర్ధారణ, ఫాలో అప్ సేవల కోసం జిల్లాలో 6 డిజిగ్నేటెడ్ మైక్రోస్కోపిక్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. జిల్లా క్షయ నివారణ కేంద్రంలో సిబి నాట్, ట్రూ నాట్ మిషన్స్, వ్యాధి నిర్ధారణ కోసం కాకతీయ వైద్య కళాశాలలో టీబీ కల్చర్ డిఎస్టి లేబరేటరీ పని చేస్తున్నది. ప్రతి టీబి వ్యాధిగ్రస్తునికి మంచి పోషకాహారం తీసుకు నేనెందుకు నెలకు రూపాయలు వెయ్యి రూపాయల నగదు,చికిత్స కాలంలో అతని ఖాతాలోకి జమ చేయబడుతున్నది అలాగే ఖరీద్కెనటువంటి మందులు పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతున్నది. 2022లో టీబి కేసుల నమోదు గతంతో పోలిస్తే 40 శాతం తగ్గినందుకుగాను జిల్లాకు సిల్వర్ మెడల్ అందించడం జరిగింది. 2024లో టీబీలక్షణములు ఉన్న 22770 మందికి గాను 20956 (92%) పరీక్షలు నిర్వహించడం జరిగింది. టీబీ వ్యాధి నిర్ధారించిన 1848 మందికి చికిత్స అందించడం జరిగింది (హనుమకొండ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో 1088,పరకాల ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో 237,ముల్కనూరు పరిదిలో 208)అలాగే 774 మందికి నిక్షయ్ పోషణ ద్వారావారి చికిత్స కాలంలో నెలకు వెయ్యి రూపాయల చొప్పున వారి ఖాతాలో జమ చేయడం జరిగింది. 2025 జనవరి నుండి ఇప్పటివరకు 363 కేసులు గుర్తించడం జరిగింది. డాక్టర్తో పాటు వారి సహాయకులు పూర్తిగా స్వచ్ఛందంగా సేవలు అందించాలని, క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ప్రపంచ క్షయ వ్యాధి దినం సందర్భంగా 24 మార్చ్ సోమవారం రోజు జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా ఉదయం 9 గంటలకు భద్రకాళి టెంపుల్ ఆర్చ్ నుండి కాకతీయ వైద్య కళాశాల వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం వ్యాధిగ్రస్తులకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తామని ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, వైద్యదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న 40వ అకాడమిక్ సెనెట్ సమావేశం

**రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ 40 వ అకాడమిక్ సెనెట్ సమావేశం మార్చి 29 వ తేది (శని వారం), ఉదయం 11.00 గంటలకు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో నిర్వహిస్తునట్టు, ఈ సమావేశంలో 2023 %-% 24 వార్షిక సంవత్సరం అకౌంట్స్, రేవైజేడ్ బడ్జెట్ అంచనాలు 2024 %- 25, 2025 -% 26 వార్షిక బడ్జెట్ అంచనాలు, 2023 %-% 24 సంవత్సర స్టాండింగ్ కమిటీ మినిట్స్ అప్రూవల్, 2023 %-% 24 సంవత్సర వార్షిక నివేదిక, ఇతర అంశాలు చర్చించనునట్టు, దీనికి సంబందించిన లేఖలు అకాడమిక్ సెనెట్ సభ్యులు, పాలకమండలి సభ్యుల, డీన్ లు, సంబందిత అధికారులకూ పంపినట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు.

# నర్సరీలలో తెల్ల చేపల పెంపకంపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం






**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

పి.వి. నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గల కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు నందు నర్సరీలలో తెల్ల చేపల పెంపకం పై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జాతీయ మత్స్య అభివృద్ధి మండలి, హైదరాబాద్ వారి సౌజన్యంతో ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని డాక్టర్. ఎన్. రాజన్న, కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి, కెవికె శాస్త్రవేత్తల బృందం జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ ఎన్.రాజన్న, ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపల పెంపకం మరియు చేప పిల్లల యొక్క ఆవశ్యకత, చేపలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను, చేపల పెంపకంకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకమును వినియోగించుకొని రైతులు బయో ఫ్లాగ్ లో చేపల పెంపకం, చేప పిల్లలు ఉత్పత్తి కేంద్రాలు, నర్సరీలలో చేప పిల్లల పెంపకం వంటివి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, మహిళలు, గ్రామీణ యువకులను కోరడం జరిగింది. అదేవిధంగా డాక్టర్. జి. గణేష్, మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ నర్సరీలో చేప పిల్లలను పెంచుకునే క్రమంలో నర్సరీ చేప పిల్లల చెరువు స్థల పరిశీలన, చెరువుల నిర్మాణం, ప్రవకాల ఆవశ్యకత వాటి ఉత్పత్తి, సహజ ఎరువుల వినియోగం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. డాక్టర్. జె. సాయి కిరణ్ మాట్లాడుతూ పశు పోషణ సమీకృత రంగమైన చేపలు మరియు కోళ్ల పెంపకం గురించి మరియు ఈ రంగం వలన కలిగే లాభాలు, ఈ రంగంలో వినియోగించే కోళ్ల రకాలు మరియు దాని నిర్వహణ పద్ధతుల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో డాక్టర్. ఎన్. రాజన్న, ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి, డాక్టర్.జి. గణేష్,మత్స్య శాస్త్రవేత్త, డాక్టర్.ఎ. రాజు,సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ జె.సాయి కిరణ్,పశు వైద్య శాస్త్రవేత్త, రైతులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన మహమ్మద్ ముఖీద్

**మధ్య తరగతి పరిశోధకునికి అరుదైన గౌరవం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




వద్దేపల్లి గ్రామంలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన నిష్ణాతుడైన పరిశోధకుడు డాక్టర్ మొహమ్మద్ ముఖీద్, చైతన్య డీమ్డ్ టూ బీ యూ నివర్సిటీ 13వ స్నాతకోత్స వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇటీవల అస్సాం ఎన్ఐపీఈఆర్ (నైపర్) డైరెక్టర్ డాక్టర్ యూఎస్ఎన్ మూర్తి, మాజీ మంత్రి పెద్ది రెడ్డి చేతుల మీదుగా న్యూ కాటలిటిక్ సిస్టమ్స్ ఫర్ సి-సి అండ్ సీ-హెటెరోఆట మ్ బాండ్ ఫార్మేషన్ అనే అంశంపై తన తండ్రి మొహమ్మద్ సాదిక్, తల్లి గౌసియా బేగం ప్రోత్సాహంతో, కెమిస్ట్రీలో పిహెచ్డి పొందిన తర్వాత తన స్నాతకోత్సవాన్ని శనివారం ఘనంగా జరిగింది. ప్రస్తుతం మర్రి లక్ష్మణ్ రెడ్డి కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ ముఖీద్, 6 పరిశోధనా పత్రాలు, ఒక పేటెంట్తో సౌదీ అరేబియాలోని కింగ్ సౌద్ విశ్వవిద్యాలయం, అమెరికాలోని టెక్సాస్ డల్లాస్ విశ్వవిద్యాలయం సహకారాల ద్వారా పరిశోధనా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. నిపర్ డైరెక్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శంకర్ లింగం, చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ సాత్విక రెడ్డి, రిజిస్ట్రార్ రవీందర్ గారు భవిష్యత్తులో మరిన్ని ఘనవిజయాలను సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్లు రాజు, కవిత, సుందర్ రామ్, క్రిస్టోఫర్, విష్ణువర్ధన్, పవన్ కుమార్, ప్రత్యూష, పీఆర్ఓ రాంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**శనివారం నాటికి తప్పనిసరిగా పంటల వివరాలను**
**వ్యవసాయ అధికారులు నమోదు చేయాలి**
**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రబీసీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పౌరసరఫరాలు, మార్కెటింగ్, తూనికలు కొలతలు, తదితర శాఖల అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో దొడ్డు రకం దాన్యం తో పాటు ప్రత్యేకంగా సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, సన్న రకం ధాన్యానికి బోనస్ ను అందించినట్లు పేర్కొన్నారు. ఈ రబీ సీజన్లో కూడా అదేవిధంగా సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు నమోదు కాని పంటల వివరాలను శనివారం నాటికి అన్ని మండలాలలో తప్పనిసరిగా నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ మూడో వారంలో ధాన్యం వస్తుందనుకొని పంటల వివరాల నమోదును నిర్లక్ష్యం చేయొద్దన్నారు. హార్వెస్టర్ యజమానులతో ఆర్డీవోలు రవాణా శాఖ అధికారులు, తహసీల్దారులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో మూడు రోజుల్లో సమావేశాన్ని ఏర్పాటు నిర్వహించాలన్నారు. ఫిర్యాదులు వస్తున్నచోట్ల తూనికలు కొలతల శాఖ అధికారులు తూకాలను తనిఖీ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు ముందస్తుగానే తూకాలను తనిఖీ చేయించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తూనికలు కొలతల శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను ముందుగానే పరిష్కరించుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు ట్యాబ్, సాఫ్ట్వేర్ లను మూడు నాలుగు రోజుల్లో గా సిద్ధం చేసి పెట్టుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఎప్పుడైనా రావచ్చు అని, అందుకు ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలన్నారు. గతంలో మాదిరిగా సన్న దొడ్డు రకం ధాన్యాల కొనుగోలుకు ఒకే ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ కోసం షెడ్ నెట్టును ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ కోసం విద్యుత్ సదుపాయాన్ని కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. సాయంత్రం ధాన్యం కొనుగోలు సమయంలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. సన్నరకం దాన్యం బస్తాలపై తప్పనిసరిగా స్టెన్సిల్స్ వేయాలని, స్టెన్సిల్స్ వేయకుంటే సెంటర్ ఇన్చార్జిలపై చర్యలు ఉంటాయన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి ఫిర్యాదుల కోసం హెల్ప్ డెస్క్, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలన్నారు. మిల్లర్లతో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, ఎల్ డి ఎం శ్రీనివాస్, మార్కెటింగ్, తూనికలు కొలతలు, రవాణా శాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# యూత్ పార్లమెంట్ విజేతలు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



వికసిత్ భారత్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలు ఆదివారం సాయంత్రం రోజు కామర్స్ సెమినార్ హాల్లో గౌరవ అధ్యక్షులు రిజిస్టర్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.టీ. మనోహర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్. ఈసం నారాయణ, నెహ్రూ యువక కేంద్ర డిస్టిక్ డిప్యూటీ ఆఫీసర్ అన్వేష్, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ రాధిక తిప్పాని ఆధ్వర్యంలో జ్యూరీ మెంబర్స్ ప్రొఫెసర్ ఎం.ఇస్తారి, పరశురాం, శ్రీధర్, హరిప్రసాద్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో పదిమంది విద్యార్థులను స్టేట్ లెవెల్ వికాసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కి ఎంపిక చేసి ప్రకటించడం జరిగింది. ఈ పోటీలు మార్చి 22, 23వ తేదీల్లో నిర్వహించడం జరిగింది. ఈ రెండు రోజుల్లో ములుగు, ఎటునాగారం, భూపాల్ పల్లి, వరంగల్ ఈస్ట్, వెస్ట్ హనంకొండ నోడల్ జిల్లాలలో నుండి 92 మంది అభ్యర్థులు పాల్గొనడం జరిగింది. ఈ 92 మంది విద్యార్థులు ప్రతి ఒక్కరూ మూడు నిమిషాల పాటు వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అనే థీమ్ పై ప్రసంగించి వారి యొక్క అమూల్యమైన, వినూత్నమైన ఆలోచనలను భావిభారత సమాజ నిర్మాణానికి తోడ్పడే విధంగా సూచనలను, ప్రశ్నలను సంధిస్తూ యువత వారి యొక్క ప్రతిభా పాటవాలు వారి యొక్క పార్టిసిపేషన్ వల్ల మాత్రమే వికాసిత్ భారత్ అతి త్వరలో సహకారం అవుతుంది అనే విధంగా ప్రసంగించి సాయంకాలం వరకు పోటీల్లో పాల్గొని వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఇందులో కాకతీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ, వరంగల్ ఎస్ఆర్ యూనివర్సిటీ , టీజీటీడబ్ల్యూ ఆర్.డి.సి ములుగు ఎటునాగారం, సోషల్ వెల్ఫేర్ భూపాల్ పల్లి, వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, బిజెఆర్ అగ్రికల్చర్ కాలేజ్ ఉమెన్స్, ఇంజనీరింగ్ కాలేజ్ కో ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ కాలేజ్ కాకతీయ యూనివర్సిటీ, ఇంజినీరింగ్ కాలేజ్ టీ డబ్ల్యూ, ఆర్.డి.సి వరంగల్ వెస్ట్, పింగిలి కాలేజ్, కిట్స్ కాలేజ్, బిఎండిసి నర్సంపేట్ అలాంటి వివిధ కళాశాల నుండి విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యూత్ ఈవెంట్నుసక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేయడం జరిగింది. ఇందులో విజేతలుగా ఎంపిక కాబడ్డ పదిమంది విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విద్యార్థిని బి. సంధ్య బైరెడ్డి, ఎం. శ్రావ్య, శ్రీజ యాదవ్. కాలజ్ణ, యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ మహమ్మద్ హసన్, విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) ఎం. శ్రావ్య, కార్తీక్, హన్మకొండ పింగళి కాలేజీ ఏ. వినీలా, హన్మకొండ కిట్స్ కాలేజ్ అలేఖ్య, సిద్ధార్ద్, ములుగు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి రచన, భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి శంకర్, , కేయూ సెట్ ఈ పదిమంది విద్యార్థులు హైదరాబాద్ అసెంబ్లీలో జరగబోయే స్టేట్ లెవెల్ వికాసిత్ భారత్ యూత్ పార్లమెంట్లో పాల్గొంటారు. విద్యార్థులందరూ రెండు విభాగాలుగా విడిపోయి మాక్ పార్లమెంటును నిర్వహించుకున్నారు. ఈ మాక్ పార్లమెంట్లో విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) విద్యార్థిని శ్రావ్య, స్పీకర్ గా, శ్రీజ జాదవ్ అండ్ టీం ప్రతిపక్ష వర్గంగా పవన్ కుమార్ అండ్ టీం అధికార వర్గంగా వ్యవహరించి 20 మంది విద్యార్థులు మంత్రులుగా 20 మంది విద్యార్థులు ఎంపీలుగా చివరగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ ప్రెసిడెంట్ వ్యవహరించి రూపాయలు 500 కోట్లతో వన్ ఎలక్షన్ అనే బిల్లుని స్పీకర్ సమక్షంలో ఆమోదించడం జరిగింది. ఈ విధంగా మాకు పార్లమెంట్ ని విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా నిర్వహించుకొని వికసిద్భాగ్యత్ పార్లమెంటుని ముగించడం జరిగింది.

# బ్లడ్ మోటివేటర్ కానిస్టేబుల్ కన్నె రాజు

**37వ సారీ రక్తదానం చేసిన బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)**

**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సిటీ ఆర్మ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రామనీల దంపతులు పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ స్వతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన -2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మార్చి 23, 2025 తేదీ ఆదివారం రోజున యం.జి.యం హాస్పిటల్ వరంగల్ లో మెగా రక్తదాన శిబిరం లో నేను 37వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఆలకిద్దాం, ఆలోచిద్దాం, ఆచరిద్దాం, ఆదుకుందాం. జీవిస్తూ.. రక్తదానం చేద్దాం !, ప్రాణదానం కల్పిద్దాం !!, మరణిస్తూ.. నేత్రదానం చేద్దాం !, ఇద్దరి అందులకు చూపునిద్దాం !!, శరీరదానం చేద్దాం !, వైద్య విద్యకు తోడ్పడుదాం !! , “ బ్రెయిన్ డెడ్ తో అవయవదానం చేసి అభాగ్యులకు ప్రాణం పోద్దాం !! “.రక్తదానం చెయ్యండి !, ప్రాణదాతలు అవ్వండి !! . నేను చేస్తున్న ఈ రక్తదాన చైతన్య యుద్ధ కార్యక్రమంలో భాగంగా మీ అందరి సహాయ సహకారాలతో గత 20 సంవత్సరాలు నుండి నేను స్వయంగా 37 సార్లు రక్తదానం చేయడం జరిగింది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా ఈ 5 రాష్ట్రాలలో 1,00,000 మందికి పైగా రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. నేను ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారి కోసం, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటివరకు 69 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ అత్యవసర సమయంలో ఉన్న వారికి రక్తదాతల అందరి సహకారంతో 18,035 మంది కీ ఉచితంగా రక్తం అందించడం జరిగింది. అదేవిధంగా (కోవిడ్ - 19) కరోన వ్యాధి సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి, కరోన బారిన పడిన వారికి 235 మందికి ఉచితంగా ప్లాస్మా అందించడం జరిగింది. ఇప్పటి వరకు అవయవదానం పై 3 అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది. నేను 37 సార్లు రక్తదానం చేసినందుకు గాను నా యొక్క గురువులు, వరంగల్ పోలీసు ఉన్నత అధికారులు, రాగంపేట గ్రామ ప్రజలు, నా యొక్క మిత్రులు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, వరంగల్ పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులకు, నా యొక్క గురువులకు, నా యొక్క యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు , రక్తదాతలకు , నా యొక్క మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



## నగరంలో వరుస హత్యలపై హడల్

**పట్టపగలే లాయర్ హత్య**

**హైదరాబాద్,మార్చి24(జై భీమ్ న్యూస్):**

నగరంలో వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. ఆదివారం ఓ వ్యక్తిని పాత కక్షల నేపథ్యంతో దారుణంగా నరికి చంపిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే సోమవారం ఉదయం పట్టపగలు మరో దారుణం చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగా ఓ లాయర్ దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకెళ్తే.. చంపాపేట డివిజన్ ఐఎస్ సదన్‌లో సోమవారం ఉదయం ఓ లాయర్ దారణహత్యకు గురయ్యాడు. అంబేద్కర్‌వాడలో న్యాయవాది ఇజ్రాయెల్‌ను దస్తగిరి అనే వ్యక్తి కత్తితో పొడిచాడు. తీవ్రగాయాల పాలైన అతడిని వెంటనే అపోలో ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ లాయర్ ఇజ్రాయెల్ మృతి చెందాడు. అడ్వకేట్ ఇజ్రాయెల్ ఇంట్లో ఓ మహిళ కిరాయికి ఉంటున్నది. ఆమెను దస్తగిరి అనే ప్రైవేటు ఎలక్ట్రీషియన్ గతకొంతకాలంగా వేధిస్తున్నాడని ఇజ్రాయెల్‌ను ఆశ్రయించింది. దీంతో బాధితురాలి తరఫున ఇజ్రాయెల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న దస్తగిరి లాయర్ ఇజ్రాయెల్‌పై కక్షపెంచుకున్నాడు. నాపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా? అంటూ దస్తగిరి సోమవారం ఉదయం అడ్వకేట్‌పై దాడిచేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదుచేసి నిందితుడిన అదుపులోకి తీసుకున్నారు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఈ దారుణం చోటు చేసుకోవడంతో స్థానికులు భయంతో హడలెత్తిపోయారు.

## బీఆర్ఎస్ వేడుకలకు రూ. 1,02,003 విరాళం

**ఆదిలాబాద్, మార్చి24(జై భీమ్ న్యూస్):**

ఆ గ్రామంల బీఆర్ఎస్ పాలనలో జరిగిన మేలు మరువలేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయినా.. ఆ పార్టీ చేసిన మంచిని మరువలేదు. దీంతో ఆ పార్టీ నిర్వహించే రజతోత్సవ వేడుకులకు తమవంతు సాయాన్ని ప్రకటించి పార్టీకి ఆదర్శంగా నిలిచారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా (కే) గ్రామస్థులు ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రూ.1,02,003 విరాళాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అందజేయాలని నిర్ణయించారు సోమవారం మాజీ సర్పంచ్ మీనాక్షి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఇంటింటికి విరాళాలు సేకరించారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో గ్రామంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని గ్రామస్తులు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాల ఫలితంగా తమకు ఉపాధి ఎంతో మెరుగుపడిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉన్న తాము వరంగల్ సభకు అందరం వెళ్తామని నిర్ణయించారు.

## పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

**పరీక్షా కేంద్రం చీఫ్ గోపాల్, డిపార్ట్‌మెంట్ అధికారి సస్పెండ్**

**హైదరాబాద్,మార్చి24(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యార్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నారు. పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తన ప్రమేయం లేకపోయినా డిబార్ చేశారని బాధిత విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలని, తానేం తప్పుచేశానని లబోదిబోమని విలపిస్తున్నాడు.

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

**సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు**
**సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,మార్చి24(జై భీమ్ న్యూస్):**



ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్-ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమిక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## ఢిల్లీ మద్యం కన్నా జగన్ మద్యమే అతిపెద్ద స్కామ్

**సమీప బంధువు ద్వారా 2వేల కోట్లు దుబాయ్‌కు తరలింపు**
**లోక్‌సభలో ప్రస్తావించిన ఎంపి శ్రీకృష్ణదేవరాయలు**

**న్యూఢిల్లీ,మార్చి24(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కన్నా ఎపిలో జగన్ మద్యం కుంభకోణం అతి పెద్దదని తెలుగుదేశం ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు సంచలన ఆరోపణలు చేశారు. లిక్కర్ ఉత్పత్తికి ముందే స్కామ్ చేసిన ఘనత జగన్‌దేనని ఆరోపించారు. జగన్ తన ఆధీనంలోని సంస్థల ద్వారా మద్యం వ్యాపారాన్ని పూర్తిగా నియంత్రించి ప్రజలను మోసం చేశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి బంధువు సునీల్ రెడ్డి ద్వారా దుబాయ్‌కు రూ. 2వేల కోట్లు మద్యం, డబ్బు తరలించారని ఎంపి సంచలన ఆరోపణలు చేశారు. జగన్ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని ఆరోపించారు.సోమవారం లోక్‌సభలో సంచలన విషయాలను లావు శ్రీకృష్ణ దేవరాయలు బయటపెట్టారు. రూ. 2,000 కోట్లు ఒక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ పేరుతో సునీల్ రెడ్డి ద్వారా దుబాయ్‌కు జగన్ మళ్లించారని ఆరోపించారు. వైసీపీ హయాంలో 26 కొత్త కంపెనీలు భారీ లాభాలను పొందాయని లావు శ్రీకృష్ణ దేవరాయలు చెప్పారు. రూ. 20,356 కోట్ల విలువైన మద్యం అమ్మకాలను గోప్యంగా నిర్వహించారని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు.ప్రముఖ మద్యం బ్రాండ్లను పూర్తిగా తొలగించి, నాసిరకంగా ఉన్న కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టారని చెప్పారు. నంద్యాలలోని స్పై ఆగ్రో ఇండస్ట్రీస్ లాంటి ప్రముఖ డిస్టిలరీలను బలవంతంగా తీసుకుని, కొత్త బినామీ డిస్టిలరీలను ఏర్పాటు- చేశారని అన్నారు. తక్కువ నాణ్యత కలిగిన మద్యాన్ని ఉత్పత్తి చేయించి, వేల కోట్ల రూపాయలు అధికార పార్టీ అనుబంధ వ్యాపారస్తుల చేతికి వెళ్లేలా చేశారని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆరోపించారు.

## పల్లెల్లో పడకేసిన పాలన

**సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు**
**పల్లెల దుస్థితిపై కేసీఆర్ మండిపాటు**

**హైదరాబాద్, మార్చి24(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని.. దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే ఆదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఆరోగ్య సమస్యలు ఉన్నా పట్టించుకోలేదు

**ఒకే ఏడాదిలో ఐదుసార్లు గుండెపోటు**
**తీవ్ర మనోవేదనకు గురైన తహసీల్దార్ గుండెపోటుతో మృతి**

**కామారెడ్డి, మార్చి24(జై భీమ్ న్యూస్):**

ఆ దంపతులిద్దరు ప్రభుత్వ ఉద్యోగులు. దంపతులిద్దరూ ఒకేచోట పనిచేసే అవకాశం ఉన్నా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల ఏడాదిన్నర కాలంలో వరుసగా ఐదుసార్లు బదిలీ చేశారు. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ఆయన గుండెపోటుతో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఓ ప్రభుత్వాధికారి అధికారుల వేదనతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. తోటి ఉద్యోగులు తెలిపిన ప్రకారం.. నాలుగు రోజుల క్రితం తహసీల్దార్ల బదిలీల జాబితా వెలువడింది. ఇందులో బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో తహసీల్దార్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ (59)ని ఎల్లారెడ్డి ఆర్డీవో ఆఫీస్‌కు బదిలీ చేశారు. సర్కార్ ఉత్తర్వుల మేరకు ఆయన ఈ నెల 24న విధుల్లో చేరాల్సి ఉంది. అయితే మార్చి 22న అర్ధరాత్రి విజయ్ కుమార్ గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆయన ఆదే రోజు మృతి చెందారు. విజయ్‌కుమార్ స్వగ్రామం ఆర్మూర్. ఆయన భార్య ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. వీరి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. భార్యాభర్తలు ఒకే దగ్గర పనిచేసేందుకు అవకాశమున్నా, ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఏడాదిన్నరలో ఐదుసార్లు బదిలీ చేశారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా నిర్మల్ జిల్లాకు బదిలీ చేశారు. ఆ తర్వాత మళ్లీ నిబంధనలకు విరుద్ధంగా ఆదిలాబాద్ జిల్లాలో పోస్టింగ్ ఇచ్చారు. స్పౌస్ కోటాలో నిజామాబాద్‌కు బదిలీకి ప్రయత్నం చేయగా అతడి విజ్ఞప్తిని అధికారులు పట్టించుకోకుండా కామారెడ్డికి బదిలీ చేశారు. అనారోగ్య సమస్యలు ఉన్నాయని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా కామారెడ్డి జిల్లాలో మరో మూడు సార్లు బదిలీ చేశారు. ఇలా తరచూ బదిలీలతో విసిగెత్తి తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన విజయ్ కుమార్‌కు గుండెపోటు వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం అర్ధరాత్రి మృతి చెందారు.

## నా సస్పెండ్‌పై ఎందుకు బులెటెన్ విడుదల చేయలేదు

**జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ లోపలకు వెళ్లకుండా అడ్డుకున్న మార్షల్**
**కాంగ్రెస్ పాలనకు పరాకాష్ట**
**ప్రజాధనం వృథా చేస్తున్న మంత్రులు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి24(జై భీమ్ న్యూస్):**



తన సస్పెండ్‌పై ఎలాంటి బులెటిన్ విడుదల ఎందుకు విడుదల చేయలేదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ దుర్మార్గపు పాలనకు ఇది ఒక నిదర్శనమని ఆయన ఆరోపించారు. సోమవారం ఆయన శాసనసభ సమావే శాలను ఇష్టారీతిన నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 27 వరకు బడ్జెట్ అసెంబ్లీకి వచ్చారు.. అయితే సభ లోపలికి వెళ్లకుండా చీఫ్ మార్షల్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారు. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదు. సస్పెండ్ చేశారో లేదో కనీసం ఆధారాలు లేవు. బులెటిన్ ఇస్తే నేను రానని తెలిపారు. లేదంటే సభాపతిని కలుస్తానని పేర్కొన్నారు. నేను కోర్టుకు వెళ్తానన్న భయంతో బులెటిన్ ఇవ్వట్లేదని ఆరోపించారు. ఎలాంటి రాజ్యాంగ విలువలు, నిబంధనలు పాటించకుండా సమావేశాలను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అరాచకత్వానికి ఇది పరాకాష్ట అన్నారు. మంత్రులు జవాబివ్వలేక ప్రశ్నోత్తరాలు రద్దు చేస్తున్నారు.’ అని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా మంత్రులు దావత్‌లకు కూడా ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్తున్నారని జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఒక గంట ప్రయాణానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్లడం అవసరమా అని ప్రశ్నించారు. నిన్న జాన్‌పాడ్‌లో దావత్‌కు కూడా జానారెడ్డి హెలికాప్టర్‌లో వచ్చారని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానం చెప్పలేక క్వశ్చన్ అవర్ రద్దు చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలపై శాసనసభలో లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు లేదని ఆరోపించారు. ఈ ప్రభుత్వ దుర్మార్గపు చర్యల వలన చనిపోయిన వారి కుటుంబాలు ఎంతో ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# రికార్డు దాటిన టాటా రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్లు

గృహ విద్యుత్తు దాదాపుగా ప్రతి రాష్ట్రంలోనూ వినియోగదారులకు భారంగానే మారుతోంది. ఈ నేపథ్యంలో గృహ వినియోగదారులకు పాతికేళ్ల వరకు పైసా కరెంటు బిల్లు కట్టనవసరం లేకుండా.. ఇంటికి రాయితీపై తక్కువ ఖర్చుతో సౌర విద్యుత్తు వెలుగులు పంచే ఒక పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. దీనికి అనుగుణంగానే టాటా పవర్ వారు తీసుకొచ్చిన సోలార్ పానెళ్లకు ఆదరణ పెరుగుతోంది. తాజాగా వీటి విక్రయాలు రికార్డు స్థాయిని దాటేశాయి. ఎండాకాలం రాగానే ముందుగా గుర్తొచ్చేది.. గుండె గుబేలుమనిపించేది కరెంటు చార్జీలే. దీని నుంచి కాపాడుకునేందుకు చాలా మంది సోలార్ పానెళ్ల వినియోగంపై మొగ్గు చూపుతున్నారు. సోలార్ పానెళ్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు సైతం మద్దతునిస్తున్నాయి. అందులో భాగంగానే కేంద్రం సూర్య ఘర్ యోజన పథకాన్ని కూడా తీసుకొచ్చింది. ఇంటిపై సోలార్ పానెళ్లను వినియోగించుకునే వారికి ఏకంగా 30 నుంచి 40 శాతం సబ్సిడీ ఇస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై అవగాహన పెరిగి సోలార్ పానెళ్ల వాడకం కూడా పెరుగుతోంది. తాజాగా టాటా పవర్ సంస్థ సోలార్ పానెళ్ల విక్రయాల్లో రికార్డు క్రియేట్ చేసింది. గృహ వినియోగదారులను సౌర విద్యుత్తు వినియోగం వైపు ప్రోత్సహించి, మామూలు కరెంటు వినియోగాన్ని తగ్గించి వారికి విద్యుత్తు భారం నుంచి ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే రూఫ్ టాప్ సోలార్ ప్రోగ్రామ్. దీని ద్వారా ఇంటిపైన సోలార్ ప్యానెళ్లు అమర్చి పగలంతా మీరు సౌర విద్యుత్తు ఉపయోగించుకుని రాత్రి పూట మాత్రం డిస్కంలు సరఫరా చేసే విద్యుత్తును ఉపయోగించుకునేలా చేయడమే ఈ పథకం ప్రత్యేకత. టాటా పవర్ భారతదేశంలో రూఫ్‌టాప్



సోలార్ రంగంలో అద్భుతమైన మైలురాయిని సాధించింది. దేశవ్యాప్తంగా 1.5 లక్షలకు పైగా రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్లను పూర్తి చేసిన ఈ సంస్థ, మొత్తం 3 గిగావాట్ల సామర్థ్యంతో ఈ రంగంలో అగ్రగామిగా నిలిచింది. 700కు పైగా నగరాల్లో విస్తరించి, సుస్థిర భవిష్యత్తు కోసం భారత్‌ను ముందుకు నడిపిస్తూ, దేశంలోనే నంబర్ వన్ రూఫ్‌టాప్ సోలార్ ప్రొవైడర్‌గా తన స్థానాన్ని సుదృఢం చేసుకుంది. గత 10 ఏళ్లుగా బ్రిడ్జ టు ఇండియా గుర్తింపు పొందిన టాటా పవర్, తమ 'ఘర్ ఘర్ సోలార్' కార్యక్రమం ద్వారా ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (పీఎంఎస్జీవై)కు భారీగా తోడ్పడుతోంది. తమిళనాడులోని అత్యాధునిక ప్లాంట్‌లో సర్టిఫికేషన్ పొందిన సోలార్ ప్యానెళ్లను తయారు చేస్తూ, ఈ పథకానికి సాధికారత కల్పిస్తోంది. ఇంకా, 25 ఏళ్ల వారంటీతో కూడిన అత్యుత్తమ నాణ్యత గల సోలార్ మాడ్యూల్స్, సులభమైన ఫైనాన్సింగ్ ఆప్షన్లతో కస్టమర్లకు అండగా నిలుస్తోంది. టాటా పవర్ సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలు విద్యుత్ బిల్లులను 80 శాతం వరకు తగ్గించడంతో పాటు, 4-7 ఏళ్లలో పెట్టుబడిని వెనక్కి పొందే అవకాశం కల్పిస్తాయి.

## పసిడి ప్రియులకు అలర్ట్.. తగ్గిన బంగారం ధరలు..



పసిడి, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. వాస్తవానికి గత కొంత కాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం వెండి ధరలు భారీగా పెరిగాయి.. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ధరల్లో ప్రతిరోజు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. పసిడి, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. వాస్తవానికి గత కొంత కాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం వెండి ధరలు భారీగా పెరిగాయి.. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ధరల్లో ప్రతిరోజు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్నిసార్లు పెరుగుతూ వస్తుంటాయి. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. 24 మార్చి 2025 సోమవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 22 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర రూ.82,290 ఉండగా.. 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.89,770 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,00,900 గా ఉంది. బంగారం పది గ్రాములపై రూ.10 మేర.. వెండి కిలోపై రూ.100 మేర ధరలు తగ్గాయి.. అయితే.. ఈ ధరలు ప్రాంతాల వారీగా మారుతుంటాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,290, 24 క్యారెట్ల ధర రూ.89,700 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,290, 24 క్యారెట్ల ధర రూ.89,700లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.82,440, 24 క్యారెట్ల ధర రూ.89,970 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.82,290, 24 క్యారెట్ల ధర రూ.89,770 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.82,290, 24 క్యారెట్ల రేటు రూ.89,770 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.82,290, 24 క్యారెట్ల ధర రూ.89,770 గా ఉంది.

## నాలుగు రోజుల్లో కొత్త బుల్లెట్ బండి లాంచ్..!



భారతదేశంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్స్‌ను బుల్లెట్ బండి అని ముద్దుగా పిలుచుకుంటారు. దేశంలో వయస్సుతో సంబంధం లేకుండా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్స్ ఫ్యాన్స్ ఉంటారంటే అతిశయోక్తి కాదు. అయితే ఇటీవల కాలంలో ఇతర కంపెనీల నుంచి వస్తున్న పోటీ నేపథ్యంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా ఎప్పటికప్పుడు కొత్త బైక్స్‌ను మార్కెట్‌లో లాంచ్ చేస్తుంది. ఈ నేపథ్యంలో భారతదేశంలో మరో నాలుగు రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ లాంచ్ కానుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ మార్చి 27న భారతదేశంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్లాసిక్ 650ను విడుదల చేయనుంది. 650సీసీ క్రూయిజర్ బైకెన్ 650, సూపర్ మీటియర్ 650, ఇంటర్ సెప్టర్ 650, కాంటినెంటల్ జీటీ 650, బేర్ 650 తర్వాత బ్రాండ్ నుంచి రిలీజ్ అయ్యే బైక్ క్లాసిక్ 650.రాయల్ ఎన్‌ఫీల్డ్ గత సంవత్సరం కొత్త క్లాసిక్ 650ని ఆవిష్కరించింది. డిజైన్ పరంగా ఇది క్లాసిక్ 350లో మాదిరిగానే రెట్రో లుక్‌తో లాంచ్ చేసింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్‌లో 647 సీసీ, ఎయిర్/ఆయిల్-కూల్డ్, ప్యారలల్-ట్విన్ ఇంజిన్‌తో వస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ 46.4 హెచ్‌పీ పవర్, 52.3 ఎన్ఎం గరిష్ట టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజన్ 6 స్పీడ్ గేర్‌బాక్స్‌తో జత చేసి స్లిప్-అండ్-అసిస్ట్ క్లచ్‌తో వస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 క్లాసిక్ ఇంజిన్, అండర్ పిన్నింగ్‌లను షాట్గన్ 650తో పంచుకుంటుంది. ఇది ఒకే ఫ్రేమ్‌తో వస్తుంది. అలాగే ఒకేలాంటి సస్పెన్షన్ సెటప్‌ను ఉపయోగిస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ సింగిల్ 320 ఎంఎం డిస్క్ బ్రేక్, వెనుక భాగంలో 300 ఎంఎం సింగిల్ డిస్క్ బ్రేక్స్‌తో వస్తాయి. క్లాసిక్ 650 బైక్ డ్యూయల్ ఛానల్ ఏబీఎస్‌తో ఆకట్టుకుంటుంది.

## స్మార్ట్ పెన్షన్ ప్లాన్ ప్రకటించిన ఎల్ఐసీ..

భారతదేశంలో జీవిత బీమా అంటే టక్కున గుర్తు వచ్చేది లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ). దేశంలో జీవిత బీమాకు పర్యాయపదంగా ఎల్ఐసీ ఉందంటే అతిశయోక్తి కాదు. అయితే ఇటీవల కాలంలో చాలా జీవితబీమా కంపెనీలు ఎల్ఐసీకు గట్టి పోటీనిస్తున్నాయి. ముఖ్యంగా పెన్షన్ ప్లాన్స్ విషయంలో ఈ పోటీ మరీ ఎక్కువగా ఉండడంతో ఎల్ఐసీ గత నెలలో స్మార్ట్ పెన్షన్ ప్లాన్‌ను ప్రకటించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. పొదుపు, తక్షణ యాన్యుటీ ప్లాన్‌ల కోసం నాన్-పార్, నాన్-లింక్డ్ ప్లాన్‌గా పిలువబడే ఇది అనేక రకాల యాన్యుటీ ఎంపికలు ఈ ప్లాన్ ద్వారా పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్ మల్టీ యాన్యుటీ ఎంపికలతో పాటు ఏకమొత్తం మరణ ప్రయోజనాలతో పాటు వాయిదాల రూపంలో కూడా పొందే అవకాశాన్ని కల్పిస్తుంది. పాలసీ జారీ చేసిన మూడు నెలల తర్వాత లేదా ఫ్రీ-లాక్ వ్యవధి పూర్తయిన తర్వాత రుణాలు పొందవచ్చు. పాలసీ కింద మంజూరు చేసే గరిష్ట రుణ మొత్తం, రుణంపై చెల్లించాల్సిన ప్రభావవంతమైన వార్షిక వడ్డీ మొత్తం పాలసీ కింద చెల్లించాల్సిన వార్షిక యాన్యుటీ మొత్తంలో 50 శాతానికి మించకూడదు. జాతీయ పెన్షన్ వ్యవస్థకు సభ్యత్వం పొందినవారు తక్షణ యాన్యుటీని పొందవచ్చు. ఇది పదవీ విరమణ ఆదాయానికి సజావుగా మారడానికి వీలు కల్పిస్తుంది. ఈ పథకాన్ని దివ్యాంగుల ప్రయోజనం కోసం నామినీ/యాన్యుటెంట్‌గా కొనుగోలు చేయవచ్చు. యాన్యుటెంట్ (ప్రతిపాదకుడు) మరణిస్తే, నామినీగా ఉన్న దివ్యాంగుల జీవితంలో తక్షణ యాన్యుటీని కొనుగోలు చేయడానికి మరణ ప్రయోజనాన్ని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలి.

## ముందస్తు పన్ను చెల్లింపులకు ముగిసిన గడువు..

భారతదేశంలోని పౌరులు నిర్ణీత ఆదాయం దాటాక ఆదాయపు పన్ను చెల్లించడం తప్పనిసరి. అయితే కొంత మంది వ్యాపారస్తులు తమ వ్యాపార టర్నోవర్‌కు అనుగుణంగా ముందస్తు పన్ను చెల్లింపులు చేస్తూ ఉంటారు. కానీ ముందస్తు పన్ను చెల్లింపు గడువు మార్చి 15, 2025తో ముగిసింది. ముందస్తు పన్ను గడువు ముగియడంతో పన్ను చెల్లింపుదారులు జరిమానాలు చెల్లించాల్సి ఉంటుంది. ముందస్తు పన్ను అనేది పన్ను చెల్లింపుదారులు తమ ప్రస్తుత ఆదాయాన్ని అంచనా వేసి వారి పన్ను బాధ్యత ఒక నిర్దిష్ట పరిమితిని మించి ఉంటే ఆర్థిక సంవత్సరం అంతటా వాయిదాల రూపంలో పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ముందస్తు పన్ను గడువును పన్ను చెల్లింపుదారులు దాటితే తక్కువ చెల్లింపు లేదా గడువు తేదీలోపు ముందస్తు పన్ను వాయిదాలను చెల్లించకపోతే సెక్షన్ 234సీ కింద నెలకు 1 శాతం సాధారణ వడ్డీని చెల్లించాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అదనంగా పన్ను చెల్లింపుదారుడు ఆర్థిక సంవత్సరం చివరి నాటికి (అంటే మార్చి 31) మొత్తం పన్ను బాధ్యతలో కనీసం 90 శాతం చెల్లించడంలో విఫలమైతే వారు సెక్షన్ 234బీ కింద నెలకు మరో 1 శాతం లేదా నెలలో కొంత భాగాన్ని సాధారణ వడ్డీగా చెల్లించాల్సి ఉంటుందని చెబుతున్నారు. సెక్షన్ 234బీ, 234 సీ కింద వడ్డీని తగ్గించడానికి పన్ను చెల్లింపుదారులు ఏదైనా బకాయి ఉన్న పన్నును వీలైనంత త్వరగా చెల్లించాలని నిపుణులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో పన్ను అధికారుల ఆమోదానికి లోబడి చెల్లుబాటు అయ్యే, సహేతుకమైన కారణం ఉంటే వారు వడ్డీ మాఫీ కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. మార్చి 31, 2025 కి ముందు ఒకేసారి ఒకేసారి చెల్లించడం వల్ల సెక్షన్ 234బీ కింద వడ్డీని నివారించవచ్చని పేర్కొంటున్నారు. ఇలా చేస్తే ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు మొత్తం పన్ను బాధ్యతలో 90 శాతం చెల్లించినట్లే అని పేర్కొంటున్నారు. అయితే మిస్డ్ పేమెంట్ వాయిదా, వాస్తవ చెల్లింపు తేదీ మధ్య కాలానికి వడ్డీ ఇప్పటికీ వర్తిస్తుంది. పన్ను చెల్లింపుదారులు ముందస్తు పన్ను గడువును కోల్పోతే వారు సెక్షన్ 234 బీ, 234సీ కింద వడ్డీని పూర్తిగా తప్పించుకోలేరు. కానీ కొన్ని టిప్స్ తీసుకుంటే బాధ్యతను తగ్గించడంలో సహాయపడతాయి. మార్చి 31 తర్వాత సెక్షన్ 234బీ కింద వడ్డీ నెలకు 1 శాతం లేదా దానిలో కొంత భాగాన్ని వసూలు చేస్తారు. కాబట్టి బకాయి ఉన్న పన్ను మొత్తాన్ని వెంటనే చెల్లించడం వల్ల వడ్డీ బాధ్యతను తగ్గించవచ్చు. ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేయడానికి ముందు సెక్షన్ 140ఏ కింద స్వీయ-అంచనా పన్ను చెల్లించడం వల్ల సెక్షన్ 234బీ కింద వడ్డీని మరింత పరిమితం చేయవచ్చు. సరైన టీడీఎస్ తగ్గింపులు భవిష్యత్తు ముందస్తు పన్ను వాయిదాలను సకాలంలో చెల్లించడం వల్ల సెక్షన్లు 234బీ, 234సీ కింద భవిష్యత్తులో వడ్డీని నివారించవచ్చు.







## ఐదవ అతిపెద్ద దేశంగా భారత్..

భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో ఖీ 25లో భారతదేశ +ఖూ వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. జర్మనీ, జపాన్ తర్వాత ప్రపంచంలో +ఖూ పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో ఖీ25లో భారతదేశ +ఖూ వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. 2015లో 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 4.3 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (×వీఖీ) విడుదల చేసిన డేటాలో ఈ సమాచారం ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడం వల్ల, భారతదేశ +ఖూ 2025లో జపాన్, 2027లో జర్మనీ కంటే ముందు వరుసలో నిలవనుంది. (×వీఖీ)డేటా ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఇది విధాన సంస్కరణలు, బలమైన ఆర్థిక వృద్ధి కారణంగా పేర్కొంది. గత 10 సంవత్సరాలలో భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తి (+ఖూ )ని రెట్టింపు చేసి 105 శాతం వృద్ధిని నమోదు చేసిందని (×వీఖీ) డేటా తెలిపింది. 2015లో 2.1 ట్రిలియన్ డాటర్ల నుండి 2025లో 4.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. గతంలో పోల్చితే, అదే కాలంలో అమెరికా 66 శాతం, చైనా +ఖూ 44 శాతం పెరిగాయి. దీంతో, భారతదేశం ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ (30.3 ట్రిలియన్ డాలర్లు), చైనా (19.5 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (4.9 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.4 ట్రిలియన్ డాలర్లు) తర్వాత ప్రపంచంలో +ఖూ పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. (×వీఖీ)డేటా ప్రకారం, గత దశాబ్దంలో జపాన్ +ఖూ సున్నాగా పెరగడంతో, భారతదేశం త్వరలో జపాన్‌ను అధిగమించనుంది. గత దశాబ్దంలో యునైటెడ్ కింగ్‌డమ్ జీడీపీ 28 శాతం వృద్ధి చెందగా, ఫ్రాన్స్ జీడీపీలో 38 శాతం వృద్ధిని సాధించింది. 2015లో 2.4 ట్రిలియన్ డాలర్ల నుండి 2025 నాటికి 3.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 50 శాతం కంటే ఎక్కువ +ఖూ వృద్ధిని సాధించిన ఇతర అగ్ర ఆర్థిక వ్యవస్థలు రష్యా (57 శాతం), ఆస్ట్రేలియా (58 శాతం), స్పెయిన్ (50 శాతం)గా ఉన్నాయి.

# హ్యాట్సాఫ్ ముంబై ఇండియన్స్



ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 2025లో తమ తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓడిపోయినప్పటికీ, విగ్నేష్ పుతుర్, సత్యనారాయణ రాజు, రాబిన్ మింజ్ లాంటి యువ క్రికెటర్ల ప్రతిభ ఆకట్టుకుంది. ముఖ్యంగా విగ్నేష్ పుతుర్ అద్భుతమైన బౌలింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ ముగ్గురు క్రికెటర్ల నేపథ్యాలు ప్రేరణాదాయకంగా ఉన్నాయి. ముంబై ఇండియన్స్ యువతను ప్రోత్సహించడం అభినందనీయం. ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ తమ మొదటి మ్యాచ్‌ను ఆదివారం ఆడేసింది. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడింది ముంబై ఇండియన్స్. ఈ మ్యాచ్‌లో ఓటమి పాలైనా.. వారిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఎందుకంటే.. ముంబై ఇండియన్స్ నెక్ట్స్ జనరేషన్ క్రికెటర్ల కోసం పెడుతున్న ఎఫర్ట్స్ అలా ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో సీఎస్‌కే చేతుల్లో ముంబై ఓడిపోయి ఉండుచ్చు గాక.. కానీ, నిన్నటి మ్యాచ్‌లో ఓ ముగ్గురు క్రికెటర్లు అందరి దృష్టిని ఆకర్షించారు. విగ్నేష్ పుతుర్, సత్యనారాయణ రాజు, రాబిన్ మింజ్. ఈ ముగ్గురు యువ క్రికెటర్లకు ముంబై ఇండియన్స్ ఐపీఎల్‌లో తొలి మ్యాచ్ ఆడే అవకాశం కల్పించింది. వీరిలో సత్యనారాయణ రాజు, రాబిన్ మింజ్ అంతగా ఆకట్టుకోకపోయినా.. విగ్నేష్ పుతుర్ మాత్రం అద్భుతమైన బౌలింగ్ ధోని మనసును కూడా గెలుచుకున్నాడు. ఆట సంగతి పక్కనపెడితే వీరి నేపథ్యాలు మాత్రం కచ్చితంగా కొన్ని కోట్ల మందికి స్ఫూర్తి ఇస్తుంది. ముందుగా విగ్నేష్ పుతుర్ గురించి మాట్లాడుకుంటే.. ఇతను కేరళ రాష్ట్రం మలప్పురానికి చెందిన లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్. పుతుర్ తండ్రి ఒక ఆటో డ్రైవర్. చాలా పేద కుటుంబం అయినా కూడా క్రికెట్‌పై పిచ్చి ఇష్టంతో ఈ ఆటను కెరీర్‌గా మల్చుకున్నాడు. అయితే ఈ యంగ్ క్రికెటర్‌పై ముంబై ఇండియన్స్ చాలా ఖర్చు పెట్టింది. కేరళా క్రికెట్ లీగ్, తమిళనాడు ప్రీమియర్ లీగ్ వంటి వాటిలో ఇతని ప్రదర్శన చూసి ముంబై ఇండియన్స్ టాలెంట్ హంట్ టీమ్ ఇతన్ని తమ టీమ్‌లోకి తీసుకుంది. ఐపీఎల్ మెగా వేలంలో రూ.30 లక్షలతో కొనుగోలు చేసింది. అలాగే ఇటీవలె సౌతాఫ్రికాకు పంపించి మంచి ట్రైనింగ్ ఇప్పించింది. దాని ఫలితమై సీఎస్‌కే లాంటి స్ట్రాంగ్ టీమ్‌పై మూడు వికెట్లు సాధించాడు. ఇక మూడో ప్లేయర్ మన తెలుగు కుర్రాడు సత్యనారాయణ రాజు. ఈ కుర్రాడు కాకినాడకు చెందిన ప్లేయర్. రాజు తండ్రి రొయ్యల వ్యాపారి. పుతుర్, మింజ్ అంత పేదరికం కాకపోయినా.. సాధారణ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా సత్యనారాయణ రాజు గురించి చెప్పుకోవచ్చు. ఇతన్ని ముంబై ఇండియన్స్ రూ.30 లక్షల బేస్ ప్రైజ్‌కు కొనుగోలు చేసింది. ఇలాంటి యువ క్రికెటర్లను ప్రోత్సహిస్తూ.. ఐపీఎల్ లాంటి ఒక పెద్ద క్రికెట్ ప్లాట్‌ఫామ్‌పై అవకాశం ఇవ్వడం నిజంగా గొప్ప విషయం. వాళ్లకున్న వ్యాపార విలువలు వాళ్లకి ఉన్నా.. యువ క్రికెటర్లను ఎంకరేజ్ చేయడం వల్ల భవిష్యత్తులో ఇండియాకు కూడా మంచి క్రికెటర్లను అందించిన వాళ్లు అవుతారు. డొమెస్టిక్ క్రికెటర్‌లో ఎంత మంచి ప్రదర్శనలు చేసినా.. వచ్చే గుర్తింపు కంటే ఐపీఎల్‌లో మెరిస్తే వచ్చే గుర్తింపు ఎక్కువగా ఉంటుంది. మరి యువ క్రికెటర్లపై ఇంత ఖర్చుపెట్టి, ఫ్రాంచైజ్‌తో పాటు క్రికెటర్ల భవిష్యత్తుకు, పరోక్షంగా టీమిండియా భవిష్యత్తు కోసం పనిచేస్తున్న ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్‌కు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే.

## ముంబై ఆటగాడ్ని బ్యాట్‌తో కొట్టిన ఎంఎస్ ధోనీ..



ఐపీఎల్ 2025 మూడో మ్యాచ్‌లో ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ముంబై ఇండియన్స్‌ను నాలుగు వికెట్ల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో వెటరన్ క్రికెటర్ ఎంఎస్ ధోని కూడా చెన్నై తరఫున బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. అయితే కేవలం రెండు బంతులు మాత్రమే ఆడి పరుగులేమీ చేయలేదు. జూఖ తరుపున 65 పరుగులతో బలమైన ఇన్నింగ్స్ ఆడిన రచిన్ రవీంద్ర.. చివరి ఓవర్ బౌలింగ్ చేయడానికి వచ్చిన మిచెల్ సాంట్నర్ వేసిన తొలి బంతికే సిక్సర్ కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. జట్టు విజయంపై ధోనీ చాలా సంతోషంగా ఉన్నాడు. అనంతరం ముంబై ఆటగాళ్లందరితో ధోనీ కరచాలనం చేశాడు. ఈ సమయంలో ఒక దృశ్యం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక్కడ ధోనీ.. ముంబై స్టార్ ఫాస్ట్ బౌలర్ దీపక్ చాహర్‌తో సరదాగా ఆట పట్టించాడు. అతనిని సరదాగా బ్యాట్‌తో కొట్టాడు. వీరిద్దరి వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ధోనీ, దీపక్ చాహర్ ఒకరికొకరు చాలా మంచి బంధాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు ఈ వీడియోలో స్పష్టం అవుతోంది. ఇద్దరూ ఇంతకు ముందు చాలా సార్లు ఒకరితో ఒకరు సరదాగా గడిపారు. జూఖతో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఆటగాడు చాహర్.. బంతితో, బ్యాటింగ్‌తో అద్భుతంగా రాణించాడు. అతను మొదట బ్యాటింగ్‌లో తన సత్తాను ప్రదర్శించాడు. కేవలం 15 బంతుల్లో 28 పరుగులు చేశాడు. దీంతో ముంబై స్కోరు 150 దాటింది. దీని తర్వాత అతను బంతితో రాణించాడు. మొదటి ఓవర్‌లోనే తన జట్టుకు వికెట్ అందించాడు. చెన్నై ఓపెనర్ రాహుల్ త్రిపాఠి వికెట్ తీసిన తర్వాత ఘనంగా సంబరాలు చేసుకున్నాడు. బాల్, బ్యాట్‌తో దీపక్ చేసిన ఈ ప్రదర్శన ముంబైకి సానుకూల అంశాలలో ఒకటి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై జట్టు తిలక్ వర్మ 31 పరుగులు, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 29 పరుగులు, దీపక్ 28 పరుగుల ఆధారంగా 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 155 పరుగులు చేసింది. చెన్నై తరఫున నూర్ అహ్మద్ 18 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీశాడు. ఈ బలమైన ఇన్నింగ్స్‌లో రవీంద్ర 45 బంతుల్లో అజేయంగా 65 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఈ న్యూజిలాండ్ ఆటగాడితో ఓపెనింగ్ కాకుండా మూడో నంబర్‌లో బ్యాటింగ్ చేసిన కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 26 బంతుల్లో 53 పరుగులు చేశాడు. ఐపీఎల్ ఏ సీజన్‌లోనైనా ముంబై తన తొలి మ్యాచ్‌లో ఓడిపోవడం ఇది 13వ సారి అని మనకు తెలిసిందే. టోర్నీలో చివరిసారిగా 2012లో తొలి మ్యాచ్‌లో ముంబై విజయం సాధించింది.

## హైదరాబాద్‌లో దిగిన డేవిడ్ వార్నర్



హైదరాబాద్‌లో డేవిడ్ వార్నర్ దిగారు. ఆదివారం ఐపిఎల్ 2025 టోర్నమెంట్‌లో భాగంగా హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య రెండో మ్యాచ్ జరగనుంది. గతంలో డేవిడ్ వార్నర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వార్నర్ హైదరాబాద్ రావడం క్రీడావర్గాల్లో, క్రీడాభిమానుల్లో ఆసక్తిని పెంచింది. అయితే, ఈసారి వార్నర్ హైదరాబాద్ రావడానికి క్రికెట్‌కు ఎలాంటి కనెక్షన్ లేదనే విషయం కూడా చాలామందికి తెలిసిందే. ఇన్నేళ్లపాటు క్రీజులో తన పర్‌ఫార్మెన్స్ చూపించిన డేవిడ్ వార్నర్ తొలిసారిగా సిల్వర్ స్క్రీన్‌పై ఎంట్రీ ఇవ్వనున్నాడు. నితిన్ హీరోగా నటించిన రాబిన్‌హుడ్ సినిమాలో వార్నర్ ఒక అతిథి పాత్రలో కనిపించనున్నాడు. వెంకీ కుడుముల డైరెక్ట్ చేసిన రాబిన్‌హుడ్ మార్చి 28 న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ కానుంది. విడుదలకు మరో ఐదు రోజులే మిగిలి ఉండటంతో ఇవాళ మార్చి 23 న హైటెక్స్‌లో సాయంత్రం 5 గంటలకు రాబిన్‌హుడ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేశారు. ఈ ఈవెంట్ కోసమే డేవిడ్ వార్నర్ హైదరాబాద్ వచ్చాడు. హైదరాబాద్ వచ్చిన వార్నర్‌కు రాబిన్‌హుడ్ చిత్ర నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఘన స్వాగతం పలికింది. ఎయిర్‌పోర్టులో వార్నర్‌ను రిసీవ్ చేసుకున్న దృశ్యాలను ఎక్స్ ద్వారా అభిమానులతో పంచుకుంది. రాబిన్‌హుడ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లోనే రాబిన్‌హుడ్ ట్రైలర్ కూడా లాంచ్ అవనుంది. ఈ సినిమాలో నితిన్ బాగా డబ్బున్న వారిని దోచుకుని పేదలకు పంచిపెట్టే ఒక దొంగ పాత్రలో కనిపించనున్నారు. నితిన్ అభిమానుల్లో రాబిన్‌హుడ్ మూవీపై భారీ అంచనాలున్నాయి. డేవిడ్ వార్నర్‌కు కూడా తెలుగు నాట మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో అనుబంధం కారణంగా వార్నర్ తెలుగు హీరోల పాటలకు స్టెప్పులేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన సందర్భాలున్నాయి. అలా వార్నర్ అంటే తెలుగు వారికి క్రికెటర్ కంటే ఇంకొంచెం ఎక్కువ అభిమానం ఏర్పడింది. ఇక ఇప్పుడు ఏకంగా తెలుగు సినిమా ద్వారానే సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తూ తెలుగు వారితో తన అనుబంధాన్ని నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళుతున్నారు.

## ఐపిఎల్ 2025: చెన్నై బోణి




ఐపిఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ శుభారంభం చేసింది. సొంతగడ్డపై ఆదివారం ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై నాలుగు వికెట్లతో ఘన విజయం సాధించింది. ముంబయి విధించిన 156 పరుగులు లక్ష్యాన్ని ఇంకా ఐదు బంతులు మిగిలిఉండగానే ఆరు వికెట్ల మిగిలిఉండగానే చెన్నై ఛేదించింది. లక్ష్యసాధనకు దిగిన చెన్నై జట్టులో ఓపెనర్ రచిన్ రవీంద్ర అర్ధసెంచరీతో (65, 45 బంతుల్లో నాలుగు సిక్సలు, రెండు ఫోర్లు)తో అజేయంగా నిలిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 19 ఓవర్లు ముగిసే సమయానికి విజయానికి నాలుగు పరుగులు అవసరమైన స్థితిలో 20 ఓవర్ తొలి బంతిని రవీంద్ర సిక్స్‌గా మలిచి జట్టుకు విజయాన్ని అందించాడు. మరో ఓపెనర్ రాహుల్ త్రిపాటి (2) నిరాశపర్చినా ఫస్ట్ డౌన్‌లో వచ్చిన కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ముంబయి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 26 బంతుల్లోనే మూడు సిక్సలు, ఆరు ఫోర్లతో వేగంగా 53 పరుగులు చేసి, మూడో వికెట్‌గా అవుటయ్యాడు. ఈ తరువాత వరసగా వికెట్లు పడతున్నా రవీంద్ర జోరుగా ఆడి మ్యాచ్‌ను ముగించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 155 పరుగులు చేసింది. చెన్నై బౌలర్లు నూర్ అహ్మద్ (4/18), పేసర్ ఖలీల్ అహ్మద్ (3/29) వికెట్లలో మెరిశారు. కాగా, ఇప్పటి వరకూ ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ ఓటమితోనే టోర్నీను ప్రారంభిస్తుంది. ఈ సీజన్‌లో అదే కొనసాగించింది.

## ఉప్పల్‌లో పరుగుల వరద

### సన్‌రైజర్స్ 286 పరుగుల భారీస్కోరు

ఉప్పల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 44 పరుగుల తేడాతో గెలుపొందింది. సన్‌రైజర్స్ బ్యాటర్లు ఇషాన్ కిషన్ (106 నాటౌట్, 47 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్స్‌లు) సెంచరీతో, ట్రావిశ్ హెడ్ (67, 31 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో విశ్వరూపం చూపించారు. నితీశ్ కుమార్ రెడ్డి (30, 15 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), హెన్రిచ్ క్లాసెన్ (34, 14 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అదరగొట్టారు. రికార్డు స్కోరు ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 242 పరుగులే చేసింది. ధ్రువ్ జురెల్ (70, 35 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు), సంజు శాంసన్ (66, 37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో మెరువగా.. హెట్‌మయర్ (42, 23 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు), శుభమ్ దూబె (34 నాటౌట్, 11 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు) ధనాధన్ షో చేశారు. సెంచరీ హీరో ఇషాన్ కిషన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఓపెనర్లు అభిషేక్ శర్మ (24, 11 బంతుల్లో 5 ఫోర్లు), ట్రావిశ్ హెడ్ (67) సీజన్ తొలి మ్యాచ్‌లోనే తమదైన బాదుడు చూపించారు. ట్రావిషేక్ జోడీ19 బంతుల్లోనే 45 పరుగులు పిండుకుంది. పేసర్ ఫరూకీపై విరుచుకుపడిన అభిషేక్ ఐదు బౌండరీలతో దండెత్తాడు. స్పిన్నర్ తీక్షణ మాయకు అభిషేక్ నిష్క్రమించినా.. పవర్ షో ఆగలేదు. ఇషాన్ కిషన్ (106 నాటౌట్)తో కలిసి హెడ్ ఊచకోత కొనసాగించాడు. తీక్షణపై నాలుగు ఫోర్లు బాదిన హెడ్.. ఏ బౌలర్‌ను వదిలిపెట్టలేదు. ఆరు సిక్సర్లు కొట్టిన హెడ్.. కౌవ్ కార్నర్, లాంగ్ ఆన్, బ్యాక్‌వర్డ్ పాయింట్ సహా ఆరు భిన్న కోణాల్లో బంతిని ఫెన్సింగ్ దాటించాడు. 23 బంతుల్లోనే 50 పరుగులు చేసిన హైదరాబాద్ 42 బంతుల్లో 100 మార్క్ చేరింది. ట్రావిశ్ హెడ్ ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 21 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. దీంతో పవర్‌ప్లేలో (6 ఓవర్లు) సన్‌రైజర్స్ 94/1 పరుగులు చేసింది. ఐపిఎల్ చరిత్రలో ఇది ఐదో అత్యుత్తమ పవర్‌ప్లే స్కోరు. 14 పరుగుల దూరంలో..! : గత సీజన్ తరహాలోనే తొలి మ్యాచ్‌ను సన్‌రైజర్స్ దూకుడుగా మొదలెట్టింది. ఐపిఎల్‌లో అత్యధిక స్కోరు రికార్డులు నిలకడగా బద్దలుకొడుతూనే ఉంది. 20 ఓవర్లలో 6 వికెట్లకు 286 పరుగులు చేసి.. 300 మార్క్‌కు 14 పరుగుల దూరంలో నిలిచిపోయింది.



## 309 స్ట్రైక్‌రేట్‌తో సన్‌రైజర్స్‌కి దడపుట్టించాడు

పాన్ అమ్మే వ్యాపారి కొడుకు.. ఐపీఎల్ లో అదరగొట్టాడు. ఓడిపోతున్న మ్యాచ్ లో సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. మిడిలార్డర్ లో బ్యాటింగ్ చేసే ఈ ప్లేయర్ ను.. ఇప్పుడు ఫినిషర్ స్థానంలో బరిలోకి దిగాడు. ఆ ఆటగాడు ఎవరు.? ఐపీఎల్ 2025 సీజన్‌ను రాజస్థాన్ రాయల్స్ ఓటమితో మొదలుపెట్టింది. తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసింది. రాజస్థాన్ జట్టు ఓడిపోయినప్పటికీ, ఈ మ్యాచ్‌లో ఆ జట్టు బ్యాటర్ ఒకడు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. అది మరెవరో కాదు.. శుభమ్ దూబే. రాజస్థాన్ ఓటమిలో కూడా ఈ ఆటగాడు మెరిశాడు. దూబే కేవలం 11 బంతులలోనే సిక్సర్లతో సన్‌రైజర్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తన పేలుడు బ్యాటింగ్‌తో హైదరాబాద్ జట్టుకు చుక్కలు చూపించాడు. 287 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్థాన్ రాయల్స్ జట్టులోని సగం మంది ఆటగాళ్లు 15వ ఓవర్ అయ్యేసరికి పెవిలియన్ చేరారు. అయితే ఆ తర్వాత ధృవ్ జురెల్, సంజూ శాంసన్ ఇద్దరూ కూడా జట్టుకు ఇంకా 34 బంతుల్లో 126 పరుగులు చేయాల్సి ఉండగా అవుట్ అయ్యారు. ఆపై బరిలోకి దిగిన శుభమ్ దూబే బ్యాట్ ఝుళిపించాడు. జట్టు గెలవడం కష్టం అనిపించినా.. తుఫాన్ ఇన్నింగ్స్‌తో చివరి వరకు పోరాడుతూనే ఉన్నాడు. 11 బంతుల్లో 309 స్ట్రైక్ రేట్‌తో అజేయంగా 34 పరుగులు చేసి అభిమానులను అలరించాడు. ఈ తరుణంలో, అతడి బ్యాట్ నుంచి 1 ఫోర్, 4 సిక్సర్లు వచ్చాయి. రాజస్థాన్ జట్టు ఈ మ్యాచ్‌లో గెలవలేకపోయినా, స్కోరు 242కి చేరుకోవడంలో.. దూబే కీలక పాత్ర పోషించాడు. శుభమ్ దూబే సాధారణంగా మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తాడు. పెద్ద షాట్లు ఆడటంలో క్రేజ్ సంపాదించాడు. భారత దేశవాళీ %%20 టోర్నమెంట్ సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో కొన్ని పేలుడు ఇన్నింగ్స్‌లు ఆడటం ద్వారా వైరల్‌గా మారాడు. దీని తర్వాత గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ఈ విదర్భ బ్యాట్స్‌మెన్‌ను రూ. 5.80 కోట్లకు వేలంలో కొనుగోలు చేసింది. ఈ సీజన్‌లో కూడా రాజస్థాన్ అతన్ని అట్టిపెట్టుకుని మెగా వేలంలో రూ.80 లక్షలు వెచ్చించింది. ఈసారి లోయర్ ఆర్డర్‌లో ఫినిషర్ పాత్రను అప్పగించింది. దీంతో హైదరాబాద్‌పై అతడు ఓ చిన్న సినిమా చూపించాడు. శుభమ్ దూబే ఇప్పటివరకు 30 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో అతడు 38.35 సగటుతో 652 పరుగులు చేశాడు. అతడి స్ట్రైక్ రేట్ 152గా ఉంది.

జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem

## మళ్లీ ‘రంగ్ దే’ కాంబో?




కొన్ని సినిమాలు ఫ్లాప్ అయినా సరే.. అందులో హీరో హీరోయిన్ల జంట అందరినీ ఆకట్టుకుంటుంది. వాళ్లను సక్సెస్ ఫుల్ పెయిర్‌గానే చూస్తారు. నితిన్, కీర్తి సురేష్‌లది అలాంటి జంటే అని చెప్పాలి. వీళ్లిద్దరి కలయికలో వచ్చిన ‘రంగ్ దే’ సినిమా అంచనాలను అందుకోలేకపోయింది. కానీ ఈ మూవీలో వీళ్లిద్దరి కెమిస్ట్రీ మాత్రం బాగా పండింది. ప్రమోషన్లలో కూడా ఈ జంట హుషారుగా కనిపించింది. ఇద్దరూ మంచి కెమిస్ట్రీతో సినిమాను ప్రమోట్ చేశారు. సినిమాలో కూడా ఇద్దరి మధ్య సన్నివేశాడు బాగానే పండాయి. పాటల్లో కూడా ఈ జంట చూడముచ్చటగా కనిపించింది. కానీ సినిమా సరిగా ఆడకపోవడంతో మళ్లీ ఈ కాంబినేషన్ చూసే అవకాశం ప్రేక్షకులకు రాలేదు. కానీ ఇప్పుడు అనుకోకుండా వీళ్లిద్దరూ మళ్లీ జంట కట్టబోతున్నారన్నది తాజా సమాచారం. నితిన్ హీరోగా ‘బలగం’ వేణు దర్శకత్వంలో ‘యల్లమ్మ’ సినిమా త్వరలోనే మొదలు కానున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని ముందు నానితో అనుకున్నాడు వేణు. కానీ అది కుదరక నితిన్‌తో చేస్తున్నాడు. ఈ చిత్రానికి కథానాయికగా కూడా ముందు అనుకున్నది వేరొకరిని. సాయిపల్లవిని నటింపజేయాలని చూశారు. కానీ ఆమెకు డేట్లు సర్దుబాటు చేయడం కుదర్లేదు. దీంతో ఇప్పుడు కీర్తిని ట్రై చేస్తున్నారట. ఆమె దాదాపుగా ఓకే చెప్పినట్లు సమాచారం. దీంతో మళ్లీ ‘రంగ్ దే’ జోడీని చూసే అవకాశం ప్రేక్షకులకు దక్కనుంది. ఇది గ్రామీణ నేపథ్యంలో సాగే రగ్డ్ మూవీ అని సమాచారం. ‘దసరా’ స్టయిల్లో ఉంటుందట. హీరో హీరోయిన్లిద్దరూ డీగ్లామరస్ రోల్స్‌లో కనిపిస్తారట.

## అట్లీ డబుల్ ఫార్ములా...



దర్శకుడు అట్లీతో అల్లు అర్జున్ చేయబోయే ప్యాన్ ఇండియా సినిమా తాలూకు ప్రకటన కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. దానికి రంగం సిద్ధమవుతోంది. వచ్చే నెల ఏప్రిల్ 8 బన్నీ పుట్టినరోజు సందర్భంగా అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఉండొచ్చని సమాచారం. ప్రస్తుతం దుబాయ్ లో దీనికి సంబంధించిన చర్చలతోనే హీరో దర్శకుడి బృందాలు బిజీగా ఉన్నట్టు తెలిసింది. త్రివిక్రమ్ శ్రీనివాస్ తో చేయాల్సిన ఫాంటసీ మూవీకి ఇంకాస్త ఎక్కువ టైం పట్టేలా ఉంది కాబట్టి ఈలోగా ఆరేడు నెలల్లో అట్లీ మూవీ పూర్తి చేసేలా ప్రణాళిక వేస్తున్నారట. అయితే అట్లీకి కథలపరంగా ఒక ఫార్ములా సెంటిమెంట్ ఉంది.తన గత మూడు సినిమాల్లో హీరో ద్విపాత్రాభినయం ఉంటుంది. ‘జవాన్’లో షారుఖ్ ఖాన్ తండ్రి కొడుకులగా దర్శనమిచ్చాడు. ‘బిగిల్’ (విజిల్) లో లో విజయ్ చేసింది ఇదే. ‘మెర్సల్’ (అదిరింది) లోనూ దీన్ని వదిలిపెట్టలేదు. అంతకు ముందు ‘తేరి’లో డబుల్ ఫోటో కాకపోయినా బేకరీ ఓనర్, పోలీస్ ఆఫీసర్ గా విజయ్ కి రెండు షేడ్స్ పెట్టాడు. డెబ్యూ చేసిన ‘రాజా రాణి’ వీటికి భిన్నంగా ప్రేమకథ కాబట్టి అందులో డ్యూయల్ రోల్ లేదు. సో ఇప్పుడు అల్లు అర్జున్ తో చేయబోయే చిత్రంలోనూ అట్లీ ఇదే ఫాలో అవుతున్నట్టు వినికిడి. కాకపోతే రెండో పాత్రకు కొంచెం నెగటివ్ టచ్ ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతానికి ఇవన్నీ పుకార్ల దశలోనే ఉన్నాయి కానీ ఒక్కసారి ప్రాజెక్టు పట్టాలు ఎక్కితే ఒక్కోదానికి సంబంధించిన స్పష్టత వస్తుంది. హీరోయిన్ ఎవరనేది కూడా గుట్టుగా ఉంచుతున్నారు. ఏవేవో పేర్లు వినిపిస్తున్నాయి కానీ అట్లీ ఎవరిని లాక్ చేయలేదని అంటున్నారు. నయనతార ఆప్షన్ వైపు బన్నీ ఆసక్తి చూపించలేదని టాక్.

## శ్రీలంకలో ‘కింగ్ డమ్’ ఏం చేయబోతున్నాడు



మే 30 విడుదల కాబోతున్న కింగ్ డమ్ కౌంట్ డౌన్ ఇంకో అరవై ఏడు రోజులు మాత్రమే ఉంది. విజయ్ దేవరకొండ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ ప్యాన్ ఇండియా మూవీకి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నాడు. సితార ఎంటర్ టైన్మెంట్స్ మీద నాగవంశీ నిర్మిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్ టైనర్ మరోసారి శ్రీలంకకు వెళ్తోంది. ఒక సాంగ్ షూట్ కోసం అయిదు రోజులు అక్కడే ఉండి పూర్తి చేసుకుని వస్తుంది. ఇది గ్రూప్ సాంగని ఇన్ సైడ్ టాక్. అనిరుధ్ రవిచందర్ స్వరపరిచిన హై ఎమోషనల్ సాంగ్ ని భారీ సంఖ్యలో జూనియర్ ఆర్టిస్టులతో అవుట్ డోర్, సెట్స్ లో తీయబోతున్నట్టు సమాచారం. ఇన్నిసార్లు కింగ్ డమ్ శ్రీలంకలో షూటింగ్ జరుపుకోవడానికి అసలు కారణం దీని నేపథ్యమే అని తెలిసిన విషయమే అయినా మరికొన్ని కీలక లీక్స్ ఆసక్తి రేపేలా ఉన్నాయి. ఒకప్పుడు శ్రీలంకలో తమిళనాడు శరణార్థులది పెద్ద చరిత్ర. వీళ్ళ కోసమే ఎల్టిటిఐ స్థాపించి తీవ్రవాదాన్ని పెంచి పోషించిన ప్రభాకరన్ కొన్ని లక్షల మందికి ఆరాధ్యుడు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకు దారి తీసిన పరిస్థితులకు మూలం శ్రీలంక నుంచే మొదలయ్యింది. కింగ్ డమ్ లో ఈ నిజజీవిత సంఘటనలు కొన్ని తీసుకుని అణిచివేయబడుతున్న తెగల నాయకుడిగా విజయ్ దేవరకొండ ఉద్భవించే వైనం టెర్రిఫిక్ గా ఉంటుందట.ఇక్కడ చెప్పింది చాలా కొంతే కానీ స్క్రీన్ మీద ఊహించని స్థాయిలో యాక్షన్ ఎపిసోడ్స్ ఉంటాయని తెలిసింది. రెండు భాగాలనే ప్రచారం ముందు నుంచి ఉంది కానీ ఫలితం బట్టి ఈ నిర్ణయంలో మార్పులు ఉండే అవకాశం లేకపోలేదు.



## భైరవిగా తమన్నా అద్భుతంగా నటించారు

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ‘ఓదెల 2’లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. సూపర్ నేచురల్ థ్రిల్లర్ ‘ఓదెల రైల్వే స్టేషన్’కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్‌పై డి.మధు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమన్నా నాగ సాధువుగా మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ అంచనాలని నెక్స్ లెవెల్‌కి తీసుకెళ్ళింది. ఈ సినిమా ఏప్రిల్ 17న థియేటర్స్ లో విడుదల కానుంది. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. థ్రిల్లింగ్ యాక్షన్‌ను కథలలో అద్భుతంగా మిళితం చేయడంలో పేరుతెచ్చుకున్న సంపత్ నంది ఓదెల 2ని పర్యవేక్షిస్తున్నారు. ప్రెస్‌మీట్‌లో హీరోయిన్ తమన్నా భాటియా మాట్లాడుతూ “ఓదెల సినిమాని డైరెక్టర్ అశోక్ చాలా అద్భుతంగా తీశారు. ఆ సినిమా చూసినప్పుడే దానికి పార్ట్ 2 ఉండాలని భావించాను. సంపత్ నంది పార్ట్-2 ఐడియా చెప్పినప్పుడు ఆసక్తికరంగా అనిపించింది. ఇది ఈజీ జోనర్ కాదు. ఒక పల్లెటూరి కథని ఇంత ఆసక్తికరంగా థ్రిల్లింగ్ గా చెప్పడం మామూలు విషయం కాదు. డైరెక్టర్ అశోక్ సినిమాని నెక్స్ లెవెల్‌లో తీశారు”అని అన్నారు. మూవీ క్రియేటర్ సంపత్ నంది మాట్లాడుతూ “సినిమాలో భైరవి పాత్రలో తమన్నా చాలా అద్భుతంగా నటించారు. ఈ పాత్ర తమన్నా కోసమే పుట్టింది. ఆమెను వెతుక్కుంటూనే వెళ్ళింది”అని పేర్కొన్నారు. నిర్మాత డి.మధు మాట్లాడుతూ “మహా కుంభమేళాలో రిలీజ్ చేసిన ఈ సినిమా టీజర్‌కి చాలా అద్భుతమైనటువంటి స్పందన వచ్చింది. చాలా ఆర్గానిక్‌గా ఒక విలేజ్‌లో జరిగే స్టోరీ ఇది. కంటెంట్ ని నమ్ముకుని ఎక్కడా రాజీపడకుండా ఈ సినిమా చేయడం జరిగింది. తమన్నా ఈ సినిమాలో అద్భుతంగా నటించారు”అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అశోక్ తేజ, పూజ, వశిష్ట సింహ, నాగమహేష్, గగన్ పాల్గొన్నారు.

## ‘సంబరాల యేటిగట్టు’ ఫస్ట్ లుక్



మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ‘సంబరాల యేటిగట్టు’తో తన కెరీర్‌ను న్యూ హైట్స్‌కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వం వహించిన ఈ యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్‌లో సాయి దుర్ఘ తేజ్ నెవెర్ బిఫోర్ అవతార్‌లో కనిపించనున్నారు. బ్లాక్‌బస్టర్ ‘హనుమాన్’తో భారీ విజయం సాధించిన తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వర్సటైల్ యాక్టర్ శ్రీకాంత్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఆదివారం శ్రీకాంత్ బర్త్ డే. ఈ సందర్భంగా విషెష్ అందిస్తూ మేకర్స్ శ్రీకాంత్‌ని బ్రిటిషు పాత్రలో పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. రగ్గడ్ హెయిర్, గడ్డంతో బ్లాక్ కోట్ ధరించి ఫెరోషియస్‌గా కనిపించిన శ్రీకాంత్ లుక్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సంబరాల యేటిగట్టు షూటింగ్ శరవేగంగా సాగుతోంది. భారీ బడ్జెట్‌తో సంబరాల యేటిగట్టు సాయి దుర్గ తేజ్‌కు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. ఈ చిత్రం సెప్టెంబర్ 25,న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా రిలీజ్ కానుంది.



## మా అందాల సిరి..

తన తొలి సినిమా ‘సినిమా బండి’తో ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తాజాగా ‘పరదా’తో వస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత వంటి తారాగణం ఈ చిత్రంలో నటిస్తున్నారు. ‘ఫ్యామిలీ మ్యాన్’ సిరీస్‌తో పాపులరైన రాజ్, డికె ఈ చిత్రానికి మద్దతు ఇస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్ పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజరు డొంకడ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదల ఫస్ట్‌లుక్ పోస్టర్, కాన్సెప్ట్ వీడియో, సినిమా టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆదివారం మేకర్స్ ‘మా అందాల సిరి..’ సాంగ్‌ని రిలీజ్ చేసి, మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ చేశారు. గోపీ సుందర్ ఈ సాంగ్‌ని క్యాచీ బీట్స్‌తో, బ్యూటీఫుల్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. శ్రీ కృష్ణ, రమ్య బెహరా వోకల్స్ పాటకి మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి. వనమాలి రాసిన మీనింగ్ ఫుల్ లిరిక్స్ ఆకట్టుకున్నాయి. ట్రెడిషన్ ఉట్టిపడే ఈ సాంగ్‌లో విజువల్స్ ప్లజెంట్‌గా ఉన్నాయి. అనుపమ పరమేశ్వరన్ ఎలిగెంట్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇన్‌స్టంట్ హిట్‌గా నిలిచిన ఈ సాంగ్ ఆల్బమ్‌కు చార్ట్ బస్టర్ స్టార్ట్‌ని అందించింది అని చిత్ర యూనిట్ తెలిపింది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM